
వి.బి.ఎస్.
సాహసాలు
ఒంటె
దానియేలు మరియు తన స్నేహితులతో ధైర్యముగానుండుట
నిర్దేశకుల చేతి పుస్తకం

# ఒంటె సాహసాలు

దానియేలు మరియు తన స్నేహితులతో ధైర్యముగానుండుట




వెకేషన్ బైబిల్ స్కూల్ (వి.బి.ఎస్.)

పిల్లలే ప్రముఖులు అనే కార్యక్రమమునుండి

## నిర్దేశకుల చేతి పుస్తకం

Website: childrenareimportant.com/camel

"పిల్లలే ప్రముఖులు" బృందానికి వందనాలు!

Founders, Dwight y Kristina Krauss
Creative Team Manager, Flor Boldo
Creative Editorial Team, Jennifer Sánchez, Areli Salinas, Ramón Martínez, Marlon Hernández.
Designer, Julio Sánchez
Contributing Designer Suzanna Kangas (Suki)
Consulting Emeritus, Miguel y Vickie Kangas
Facebook Page Spanish Admin, Ramón Martínez and Verónica Toj
Facebook Page English Admin, Marlon Hernández and Flor Boldo

Translation Team, alineviera, Annupama Wankhede, Anton Klymyk, Araz Mammadzadeh, Aroma Publications and Media, Arturo Jr Boron, Blessy Jacob, Carmela Dawn Flores, Chrisbresnahan, David Raju, Ephraim Njuguna Mirobi, Finny Jacob, Geenav, HamidReza Azimi (hamid.azimi1364 at gm#ail com), Heyaudrey, I-clever.com, iqbalman, Jacob Kuruvilla, kamilturk, Karunguru Mwangi, kiran, Maitrayi Mondal, Marco Chu, Marcos Rocha, Mathew Das, Mitesh Mandaliya, mrramlama, Mrs.Geethashree NavaneethaKrishnan, Nassim Bougtaia, nicbenk, Paul Mwangi, Paul Septan, Rana922, Rubina Rai, Safdar Khan, shahroshan15, Talento-Unido, ueritom, Verdia Juliansyah Cancerika, Yeoh Jung Chin, Zeina Mirella Barzaga Arencibia

# ఒంటె సాహసాలకు సుస్వాగతం!

ఒక వినూత్నమైన, ఆసక్తికరమైన "ఒంటె సాహసాలు" అనే విబిఎస్ కార్యక్రమానికి సుస్వాగతం! భ్రష్టు పట్టిన ఈ లోకములో ధైర్యముగా దేవునిని అనుసరించడానికి మనము నేర్చుకొనబోయే తరుణములో ఇశ్రాయేలీయులు తమ చెరలో ఉన్నప్పుడు చేసినట్లుగా ఒంటెలతోను మరియు సామ్రాజ్యములతో సాహసోపేతమైన కార్యాలను చేయుటకు మీ పిల్లలను తీసుకు వెళ్ళండి. ఈ కార్యక్రమములో మనము దానియేలు మరియు తన స్నేహితులైన షద్రక్, మేషాక్, అబెద్నగో అనువారి జీవితాలను అనుకరిస్తాం. రాణియైన ఎస్తేరు కూడా 4వ పాఠంలో మీ విబిఎస్ అతిథిగా రానున్నారు.

ఈ విబిఎస్ కార్యక్రమములో ప్రతిరోజు పిల్లలందరూ నిజ జీవితములోనుండి ఆధునిక మలుపులతో హాస్యాస్పదమైన ఒంటెలను (పప్పెట్స్ లేక నటినటులు) తెలుసుకోవడానికి ఎంతగానో ఇష్టపడుతారు. ఈ విబిఎస్ కార్యక్రమము యొక్క అంశమును బలపరిచే నిజమైన నృత్య పాటలను ఆస్వాదించండి. పాఠ అంశముతోపాటు సంతోషముగా నాట్యము చేయడానికి పిల్లలకు నేర్పించండి మరియు ముఖ్య పాఠం ద్వారా ఆ నృత్యాన్ని మరలా మరలా చేయించండి, అలా రోజంతా చేయనివ్వండి. అక్కడే స్థానికంగా హాస్యాస్పదమైన కలాకృతులను చేయండి, సామ్రాజ్యములోని కళాకృతులను చేయండి. వీటిని ప్రపంచములో ఎక్కడినుండైనా సులభంగా తీసివేయడానికి లేక సులభంగా కనిపెట్టడానికి తక్కువ ధరకే ఉండే వస్తువులనే వాడండి. రాజ భవనములోని తరగతిలో పిల్లలందరూ క్లిష్టమైన వినోదాలను మరియు విభిన్నమైన ఆటలను ఆడుతూ పడుతూనే పరిష్కరిస్తారు. పాఠమును అనుసరించి నిజ జీవితానికి సంబంధించిన సమస్యలను గూర్చి ఆలోచించే అవకాశమును పెద్ద విద్యార్థులు కలిగియుంటారు. పాఠమును ఆచరణలో పెట్టేందుకు సహాయపడునట్లు ప్రతియొక్క విద్యార్థి ప్రతిరోజూ ఒక ఇంటిపనిని పొందుకుంటారు. దానియేలును, ఎస్తేరును కలుసుకోవడమును మరియు వారినుండి బైబిలు కథలను వినడమును పిల్లలందరూ ఎంతగానో ఇష్టపడుతారు, ఆ తరువాత దానియేలు విభాగములో నాటికలు వేయడములో ఆసక్తికరమైన చర్యలను చేయుటకు ఇష్టపడుతారు. అవును నిజమే, ఆట పాటలు లేకుండా ఎటువంటి విబిఎస్ కూడా సంపూర్ణము కాదు! ఆటల తోటలో మరియు రాజరికపు విందు భోజనము విభాగములలో మంచి మంచి ఆటలను మరియు చిరు తిండులను ప్రవేశపెట్టండి. మీ విబిఎస్ కార్యక్రమమును అలంకరించండి మరియు వినోదముగా ఉండునట్లు అదనపు ఆలోచనలను కలిగియుండాలని మరచిపోకండి!

ఐదు పాఠాల ద్వారా మీ సంఘము పని చేస్తూ ఉండగా, ప్రేమ మరియు ధైర్యమునకు మధ్యన ఉండే సత్సంబంధము కొరకు చూడండి, అంతేగాకుండా ఆ అంశము పిల్లలకు చేరునట్లు చేయండి.

1 యోహాను.4:18 – "ప్రేమలో భయముండదు; అంతేకాదు; పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్లగొట్టును; భయము దండనతో కూడినది; భయపడువాడు ప్రేమయందు పరిపూర్ణము చేయబడినవాడు కాడు."

దేవుడు మనకొరకు చూపించిన అపారమైన ప్రేమనుబట్టి మరియు ఆయన గొప్పతనమును మనము అర్థము చేసుకోవడమునుబట్టి క్రైస్తవులుగా ఎదుగుచున్నప్పుడు, ఆయనను అనుసరించుటలో మనకున్న నిశ్చయత కూడా పెరుగుతూ వస్తుంది. మనలో ప్రతియొక్కరిలో దేవుని కొరకైన ప్రేమలో, ఇతరుల కొరకైన ప్రేమలో ఎదుగుతూ ఉంటాము, దానియేలు మరియు తన స్నేహితులు

చేసినట్లుగానే మరియు యేసు ఎంతో ధైర్యముగా సిలువలో మనకొరకు తన ప్రాణమును అర్పించినట్లుగానే గొప్ప సాహసోపేతమైన కార్యములు చేయుటకు ఆ ప్రేమ మనలను ముందుకు నడిపిస్తుంది.

ఈ కార్యక్రమములో చాలా ప్రాముఖ్యమైన పాఠం ఏమనగా రక్షణ సందేశముతో కూడిన 2వ పాఠం. మీ విబిఎస్ కార్యక్రమానికి ఎక్కువమంది పిల్లలను ఆహ్వానించండి మరియు వారి జీవితాలను యేసుకు ఇవ్వడానికి వారికి గొప్ప అవకాశమును కల్పించండి. మీరు అలా చేసినట్లయితే, మీ విబిఎస్ గొప్ప యశస్సును కలిగియుంటుంది. మీ విబిఎస్ కార్యక్రమమునుబట్టి పరలోకములో చేరే ప్రజలను మీరు కలుసుకోవడమును ఒకసారి ఊహించుకొనండి! వారిని మీ విషయములో ఎంతగానో సంతోషించే దేవుడు మీతో ఉండటమును ఒకసారి ఊహించుకొనండి, ఎందుకంటే ఆయన అతి ఎక్కువగా ప్రేమించే పిల్లలను మీరు ఆహ్వానించియున్నారు!

పిల్లలందరూ ప్రభువైన యేసుకు లోబడునట్లు బోధించుటకు మరియు సమస్త దేశ ప్రజలను శిష్యులుగా చేయండి అని మన ప్రభువు ఆజ్ఞను అనుసరిస్తున్నప్పుడు మీ విబిఎస్ కార్యక్రమాన్ని దేవుడు ఎక్కువగా గొప్పగా ఆశీర్వదించాలని మేము ప్రార్థన చేస్తున్నాం. పిల్లల పరిచర్యలో మా యొక్క గురి ఏమనగా పిల్లలందరూ విబిఎస్ కార్యక్రమానికి వచ్చి ఊరకనే కూర్చోవాలని కాదు గాని దేవునిని గూర్చి పిల్లలందరికీ బోధించే ప్రతి అవకాశమును అందిపుచ్చుకోవడమే. విబిఎస్ కార్యక్రమాల కొరకు ప్రార్థించుటకు మీ బృందముతో కలవండి, ఆ తరువాత మీ విద్యార్థుల జీవితాలలో దేవుడు ఎలాంటి కార్యాలు చేస్తాడో వేచి చూడండి.





జీవితాలను మార్చడానికి మీరిక్కడ ఉన్నారు; మీకు సహాయము చేయుటకు మేమిక్కడ ఉన్నాం.

పిల్లలే ప్రముఖులు పరిచర్య యొక్క బృందమంతటి తరపున వందనాలు.

# సంపూర్ణ పరిశీలన

## 1. ధైర్యం దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది






### దానియేలు 1 : ఒక క్రొత్త ఇల్లు మరియు ఒక క్రొత్త పాఠశాల

రోమా పత్రిక 12:2 “మీరు ఈ లోక విధానాలను అనుసరించవద్దు. మీ మనసు మారి నూతనమై, రూపాంతరం పొందడం ద్వారా మంచిదీ, తగినదీ, పరిపూర్ణమైనదీ అయిన దేవుని చిత్తాన్ని పరీక్షించి తెలుసుకోండి.”

## 2. ధైర్యం దేవునియందు విశ్వాసముంచునట్లు చేస్తుంది






### దానియేలు 3 : అగ్ని పరీక్ష

కీర్తన 47:2 “అత్యున్నతుడైన యెహోవా భయంకరమైనవాడు. భూమి అంతటికీ ఆయన మహారాజు.”

## 3. ధైర్యం సత్యాన్ని బోధించునట్లు చేస్తుంది






### దానియేలు 4 : చెడు వార్తతో కూడిన కల

1 కొరింతి పత్రిక 13:6 “ఈ ప్రేమ దుర్నీతి విషయంలో సంతోషించదు, సత్యం విషయంలో సంతోషిస్తుంది.”

## 4. ధైర్యము తనకంటే ఇతరులను ముందువరుసలో ఉండునట్లు చేస్తుంది.





### ఎస్తేరు 3-9 : ఎస్తేరు ప్రజల కొరకు రక్షణ

1 యోహాను పత్రిక 3:16 “యేసు క్రీస్తు మన కోసం తన ప్రాణం అర్పించాడు. ప్రేమంటే ఇదే. మనం కూడా మన సోదరుల కోసం మన ప్రాణం అర్పించాలి.”

## 5. ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది





### దానియేలు 6 : ప్రతిరోజూ భక్తి ఆరాధనలు మరియు సింహాల బోను

హెబ్రీ పత్రిక 10:36 “దేవుని ఇష్టాన్ని జరిగించిన తరువాత, ఆయన వాగ్దానం చేసిన వాటిని పొందడానికి మీకు సహనం కావాలి.”

# ఈ పుస్తకమును ఎలా ఉపయోగించాలి

## నిర్దేశకులు

విబిఎస్ నిర్దేశకులుగా మీరు చేసే ముఖ్యమైన పని ఏమనగా విబిఎస్ కార్యక్రమాన్ని జరిగించడమే. అన్నిటిని కాలానుక్రమము చేసుకొని, అన్నిటిని కార్యక్రమాలను రచించుకొని, స్వచ్ఛందంగా సేవ చేసేవారిని ఎన్నుకొని, సాధనాలను సిద్ధపరచుకొని, విబిఎస్.లో ఏదైనా చర్యను జరిగిద్దామనుకుంటే మీకు సమయము ఉండదు. మీ సంఘములోని ప్రతి సభ్యునికి విబిఎస్ కార్యక్రమాలను జరిగించుటకు ప్రతియొక్కరికి బాధ్యతలను అప్పగించండి. ఇలా చేయడం ద్వారా ఈ కార్యక్రమమును గూర్చి ఆసక్తి పెరుగుతుంది మరియు పిల్లలకు పరిచర్య చేయుటలో మీ సంఘములోని ప్రతి సభ్యుడు నిమగ్నము కావడానికి సహాయపడుతుంది.

## ఎన్నుకొనుట

మీ సంఘములోనుండి సాధ్యమైనంత ప్రజలను ఎన్నుకొనండి. విబిఎస్ కార్యక్రమములో సాధారణ సహాయాన్ని అడగవద్దండి గాని ప్రతియొక్కరితో నేరుగా మాట్లాడండి మరియు ఒక ప్రత్యేకమైనదానికొరకు సహాయమును కోరండి. మీ సంఘములో ఎవరైనా బోధించడానికి భయపడేవారు ఉన్నట్లయితే వారు పిల్లలు హస్తకళలు చేయడానికి సహాయపడవచ్చు. ఆలాగు మీకు కావలసిన పరిచర్యల కొరకు మీరు ప్రజలను ఎన్నుకొనవచ్చును.

ఇక్కడ కొంతమందిని ఎన్నుకోవడానికి కొన్ని సలహాలు ఇవ్వబడియున్నవి (10 మందికంటే ఎక్కువ) :

- ఎం.సి, “మాస్టర్ ఆఫ్ సెరెమనిస్” – అధ్యక్షులు, ఈయనే విబిఎస్ నిర్దేశకులుగా ఉండవచ్చును.
- ఒంటె నాటికకు ఇద్దరు నటులు / పప్పెట్లు మరియు ఒకరు ప్రకటన చేయువారు (ఎవరైనా ఉండవచ్చును)
- పాటలకు నృత్యాలను నేర్పించుటకు సంగీత నాయకుడు
- పిల్లలందరూ కలిసి వచ్చినప్పుడు ముఖ్య పాఠమును బోధించుటకు ఒక ఉపాధ్యాయుడు – ఈయన కూడా విబిఎస్ కార్యక్రమానికి నిర్దేశకులుగా ఉండవచ్చును
- పెద్ద విద్యార్థులతో చర్చించుటకు మరియు విద్యార్థుల పుస్తకాలను పరిశీలన చేయుటకు తరగతి ఉపాధ్యాయుడు / ఉపాధ్యాయురాలు
- దానియేలు విభాగములో నాటిక వేయడానికి దానియేలు మరియు ఎస్తేరు పాత్రలకు ఇద్దరు నటులు
- దానియేలు విభాగములో నాటికను నడిపించుటకు ఒక నాయకుడు
- కళాకృతుల నాయకుడు
- తిండి పదార్థాలను చూసుకోవడానికి ఒక నాయకుడు
- ఆటలను నడిపించుటకు ఒక నాయకుడు

ఇంకా ఎక్కువమంది ప్రజలను తీసుకొని, యౌవ్వన విద్యార్థులు పనిచేయడానికి ఒకరికంటే ఎక్కువ మందిని కలిగియుండవచ్చును, సౌండ్ సిస్టం దగ్గర చూసుకోవడానికి, ప్రతి విభాగములో సహాయకులు లేక సంగీతమును నేర్పించుటకు, మరియు అనేక విషయాలకొరకు ప్రజలను పరిచర్యలో నిమగ్నము చేయవచ్చును.

## తర్ఫీదు చేయుట

స్వచ్ఛందంగా సేవ చేయడానికి వచ్చినవారు చేసే పరిచర్యను స్పష్టముగా అర్థము చేసుకొనినట్లయితే, వారు చేసే పరిచర్యలో వారు చాలా సంతోషముగా ఉంటారు. మన యూ ట్యూబ్ చానెల్ నుండి విడియోలతో ఒక తర్ఫీదు దినమును ఏర్పాటు చేయండి. వారు చేసే పరిచర్యతోపాటు ప్రత్యేకమైన సమాచారమును ఇవ్వడముతోపాటు విబిఎస్ కార్యక్రమాన్ని గూర్చి గొప్ప విశాలమైన సమాచారమును ఇవ్వండి.

https://www.youtube.com/c/Childrenareimportant

## ఆహ్వానించుట మరియు దరఖాస్తు చేసుకొనుట

విబిఎస్ కార్యక్రమము అనేది సువార్తను ప్రకటించుటకు ఒక గొప్ప అవకాశము. మీ విబిఎస్ కార్యక్రమమునుబట్టి ఒకానొక రోజున హాజరైన విద్యార్థులు యేసు వెంబడిస్తున్నారనే విషయము మీ చెవిన పడిన వెంటనే మీరు ఎంత ఆనందభరితులవుతారో ఊహించుకొనండి! మీ విబిఎస్ కార్యక్రమాన్ని మీ సంఘములోని పిల్లలకు మాత్రమె పరిమితము చేయకండి. ప్రమోషన్ చేసే సాధనాలను తయారు చేయండి మరియు వాటి ద్వారా పిల్లల తోటి విద్యార్థులను ఆహ్వానించులాగున సంఘ పిల్లలకు చెప్పండి మరియు విబిఎస్ కార్యక్రమానికి వచ్చేవారికి బహుమానాలు ఇవ్వబడుతాయని చెప్పండి. మీ విబిఎస్ కార్యక్రమానికి ప్రవేశ శుల్కము విధించినట్లయితే, పిల్లల స్నేహితుల కొరకు సంఘ పిల్లల తల్లిదండ్రులే ఆ పిల్లల కొరకు శుల్కము శుల్కము చెల్లించాలని అడగండి. తద్వారా అన్యులైన పిల్లలు కూడా యేసును తెలుసుకోవడానికి ఆస్కారముంటుంది.

మీ విబిఎస్ కార్యాక్రమానికి ఎంత మంది పిల్లలు వచ్చారనే అంచాన కొరకు మీరు పిల్లలను దరఖాస్తు చేసుకోండి. తద్వారా మీరు కావాల్సిన వస్తువులను లేక సాదానములను సిద్ధపరచుటకు ఆస్కారముంటుంది.

## కాలానుక్రమము

ఈ కాలానుక్రమము 5 రోజులకు ఒకే విధముగా ఉంటుంది. ఈ కాలానుక్రమాన్ని మీకు అనువుగా చేసుకోవచ్చును.

విద్యార్థులతో ఈ రోజును ప్రారంభించండి.

ప్రారంభం (అందరు కలిసి) :

- ప్రార్థన

- పాట (అవసరమైతే)
- పరిచయ చప్పట్లు / శ్రద్ధను ఆకర్షించడం
- ఒంటె నాటిక
- పాటలు
- పాఠం

పిల్లలందరూ సర్దుకొని కూర్చోవడానికి పిల్లలకు అవకాశము కల్పించుటకు ముఖ్య పాఠముకు మరియు ఒంటె నాటికకు మధ్యన కొన్ని పాటలు పాడితే బాగుంటుందని మా సలహా.

ఆ తరువాత పిల్లలను రొటేషన్ స్టేషన్లకు పంపించేందుకు వారిని గుంపు గుంపులుగా విభజించండి.

రోటేషన్ (వయస్సువారిగా)

- భవనములో తరగతి (విద్యార్థి పుస్తకాలు)
- దానియేలుతో నాటిక
    - నాటిక – దానియేలు, ఎస్తేరు
    - చర్య
- సామ్రాజ్యములో కళాకృతులు

చివరిలో జరిగే చర్యలన్నిటిలో పిల్లలందరూ కలిసి పాల్గొనవచ్చును.

అందరు కలిసి పెద్ద గుంపుగా :

- తిండి పదార్థాలు (లేక, ఉపహారము)
- పాటలు (వీలైతే)
- ఆటలు


నేర్చుకొనిన పాఠమును త్వరగా పునరావలోకనము చేసుకొని, ప్రార్థనతో ఈ రోజును ముగించండి.

## కాలానుక్రమము

ప్రారంభం
(అందరు కలిసి)

- ప్రార్థన
- పాట (అవసరమైతే)
- పరిచయ చప్పట్లు / శ్రద్ధను ఆకర్షించడం
- ఒంటె నాటిక
- పాటలు
- పాఠం

రోటేషన్
(వయస్సువారిగా)




అందరు కలిసి పెద్ద గుంపుగా :
- తిండి పదార్థాలు (లేక, ఉపహారము)
- పాటలు (వీలైతే)
- ఆటలు

## ఒంటె నాటికలు



ఈ విబిఎస్ కార్యక్రమములో ప్రతి రోజు 2 నాటికలు ఉంటాయి! రోజును ప్రారంభించే సమయములో పిల్లలందరితో కలిసి మొట్ట మొదటిగా రెండు ఒంటెలతో పప్పెట్ ప్రదర్శన ఉంటుంది. రెండవదిగా, ఆ రోజున ఎప్పుడైనా దానియేలు పాత్రను పోషిస్తున్న వ్యక్తితో ముఖాముఖి ఇంటర్వ్యూ ఉంటుంది. రొటేషన్ తరగతుల సమాచారము గూర్చిన వివరణలో దానియేలు నాటికను గూర్చి ఎక్కువగా నేర్చుకొనండి.

విబిఎస్ కార్యక్రమములో ప్రతి రోజు జరిగే రెండు ఒంటెల పప్పెట్ ప్రదర్శనను మీ పిల్లలు ఎంతగానో ఇష్టపడుతారు! ప్రతి పాఠములోని ముఖ్యమైన అంశమును చెప్పడానికే ఈ నిజమైన నాటికలను తయారు చేయడము జరిగింది. మీకు రెండు ఒంటెల పప్పెట్లు (లేక నటులు) కావాలి మరియు వేదిక వెనుక మాట్లాడే ఒక వ్యక్తి కావాలి.

- కేమ్లాట్ : ఇది ఎప్పుడూ ఎవరినో ఒకరిని గేలి చేద్దామా అనే ఆలోచన చేసే మగ ఒంటె, ఎప్పుడూ వాసన కొడుతూ ఉంటుంది మరియు ఆకలితో ఉంటుంది.
- కేమిలియా : ఇది ఆడ ఒంటె, అయితే కొంచెం అభద్రత భావం కలిగియుంటుంది గాని దేవుని ప్రేమిస్తుంది, ఆడపిల్లలా తనకిష్టమైనవాటిని ఇష్టపడుతుంది మరియు నృత్యం బాగా చేస్తుంది.
- మాట్లాడేవారు (ఒక్కరు)

మీ అనుకూలమునుబట్టి ఈ నాటికలన్ని, హాస్యాస్పదమైన వినోదాలన్ని, పాత్రల పేర్లన్ని మీరు మార్చుకోవచ్చు. పిల్లల ఆయా వయస్సులను బట్టి (ఒక సంవత్సరం వయస్సువారికైతే ఒక నిమిషం మాత్రమె) 8 నిమిషాలవరకు పిల్లలను ఆకర్షించే ప్రయత్నం చేయాలని గమనించగలరు. అనుకున్న సమయానికి నాటికను చేసి ముగించాలి, మరియు వారు వారమంతా కూడా నాటికల కొరకు ఎదురు చూడాలి. ఆ నాటికల మధ్యలో వినోదం ఉండేలా జాగ్రత్త పడండి!

మేము ఉపయోగించిన అతీ సులభమైన నమూనాలను ఉపయోగించి మీ స్వంత ఒంటె పప్పెట్లను తయారు చేసుకోండి. వాటిని మీరు ఈ విబిఎస్ కార్యక్రమానికి సంబంధించిన వెబ్ సైటునుండి ఉచితముగా డౌన్ లోడ్ చేసుకోవచ్చును.

పప్పెట్ ప్రదర్శనను ఎలా నడిపించాలో అనే విషయానికి సంబంధించిన క్లుప్త వివరణతో కూడిన వీడియోను ఇక్కడ మీకు ఇచ్చిన లింకు ద్వారా తెలుసుకోగలరు : https://youtu.be/G7NWA7VUZAI

## ఆసక్తి పుట్టించు సైగ


ప్రేక్షకుల మనస్సులను ఆకట్టుకోవడానికి ప్రతి రోజు మేము ఒక సైగను (లేక, కదలికను) ఇస్తాం. మీరు పాఠము యొక్క అంశాన్ని చెప్పే ప్రతిమారు ఆ అంశానికి చెప్పిన సైగలను విద్యార్థులు చేయాలన్నమాట. ఉదాహరణకు, "ధైర్యము దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది!" అని మీరు చెప్పినప్పుడు దానికి సంబంధించిన సైగను వారు చేయాలి. విబిఎస్ కార్యక్రమ రోజును ప్రారంభించునప్పుడు విద్యార్థులకు ఆసక్తి పుట్టించు సైగను తెలియజేయండి, దానిని ఆ రోజు అంతటిలో చాలా సార్లు పలికించండి, మరియు నిన్నటి రోజున నేర్చుకున్న సైగలను మరొకసారి జ్ఞాపకము చేయండి. సైగలు చేయడానికి స్పష్టమైన వివరణ కొరకు యూ ట్యూబ్ లోని మా వీడియోలను తిలకించగలరు.

"కేంద్రాల చుట్టూ తిరుగుట" అనేవి మీ విబిఎస్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడానికి ఒక విధానము. తద్వారా ఒకే సమయములో కళాకృతలను తయారు చేయడానికి పిల్లలందరికొరకు మీకు ఎక్కువెక్కువ పెన్సిళ్ళు, అంటు, మొదలగునవి అక్కర ఉండదు. పిల్లలందరినీ మూడు గుంపులుగా విభజించుకొని, వారిని ఆ కేంద్రాలకు ఒక గుంపు తరువాత మరొక గుంపు వెళ్ళనివ్వండి. అలా వారిని ఒక గుంపు తరువాత మరొక గుంపును అనుమతిస్తూ కేంద్రాల చుట్టూ తిప్పండి. ఉదాహరణకొరకు, ఆధునిక మరియు కష్టకరమైన తరగతులు కళాకృతులు చేస్తున్నప్పుడు, మధ్యమ తరగతివారు విద్యార్థి పుస్తకములో పని చేస్తూ ఉంటారు మరియు సులభము తరగతివారు "దానియేలుతో నాటిక" అనే కేంద్రములో తమకు ఇచ్చిన చర్యలను చేస్తూ ఉంటారు. ప్రతియొక్క కేంద్రములో 20 నిమిషాల కాల వ్యవధి ఉంటుంది. నిర్దేశకులుగాని లేక మిగిలినవారు ఎవ్వరైనా ఆ కేంద్రాలను చూసుకోవాలి, సమయము ముగిసినపోయిన్నప్పుడు అక్కడున్న పిల్లలకు చెప్పాలి.


మీకు ఎక్కువ స్థలము ఉన్నట్లయితే, అదే స్థలములోనే అదే చర్యను చేయనివ్వండి మరియు ప్రతీ 20 నిమిషాలకు ఒకమారు పిల్లలను కేంద్రాలకు వేల్లునట్లు చేయండి. ఇలా చేయడం ద్వారా పిల్లలు పిల్లలకు నిలువబడుటకు మరియు ముందుకు వెళ్ళుటకు అవకాశం ఉంటుంది. ఎక్కువ స్థలము లేకపోయినట్లయితే, ఒకే స్థలాల్లోనే పిల్లలను ఉంచి, వారు చేసే చర్యలు మాత్రం మారుస్తూ వెళ్ళండి. పిల్లలు చేతులు కాళ్ళు జాడించుకోవడానికి, పైకి నిలువబడుటకు లేక వారు కూర్చున్న స్థలాలు మార్చుకోవడానికి స్వేచ్ఛను ఇవ్వండి.

ఉదాహరణకు :

**మొదటి 20 నిమిషాలు**




**రెండవ 20 నిమిషాలు**




మీకు కావాలిసినంత స్థలము ఉన్నట్లయితే, పిల్లలను ఆయా వయస్సులువారిగా 4 గుంపులను విభజించుకొని 4వ కేంద్రాన్ని ఆటలకొరకు తయారు చేసుకొనండి.

ఒకసారి మీరు కాలానుక్రమాన్ని మరియు కేంద్రాలకు స్థలాన్ని నిర్ణయించుకున్న తరువాత, ప్రతిరోజు అదే క్రమాన్ని అనుసరించండి. పిల్లలు త్వరగా నేర్చుకుంటారు మరియు ఒకదాని తరువాత మరొకదానికొరకు ఉపాధ్యాయులు చెప్పకముందే ఎక్కడికి వెళ్ళాలో త్వరగా తెలుస్తుంది. 😉

రాజభవన కేంద్రములో తరగతికొరకు పిల్లలను కూర్చోనేందుకు బల్లలను ఉపయోగించండి.

## రాజభవనములో తరగతి




**పజిళ్ళు (విడి కథలు)**

ఈ కేంద్రములో విద్యార్థి పుస్తకాలలో ఉన్నటువంటి పజిళ్ళు (లేక, విడి కథలను) చేయడములో విద్యార్థులు గొప్ప మహానంద వినోదాన్ని పొందుతారు. మా ఈ పుస్తకాలన్నీ ఈ వయస్సులువారిగా తయారు చేయడం జరిగింది :

సులభతరం – 4-6 సంవత్సరాలు

మధ్యమ – 7-9 సంవత్సరాలు

కష్టతరం – 10-12 సంవత్సరాలు

ఆధునిక – 13+ సంవత్సరాలు

**ఇంటి పని (హోమ్ వర్క్)**

ఒంటె సాహసాల విబిఎస్ కార్యక్రమములో ప్రతీ పాఠాన్ని ఆచరణాత్మకముగా అనుసరించడానికి ఒక చిన్న ఇంటి పనిని ఇవ్వడం జరుగుతుంది. నిన్నటి ఇంటిపనిని చేసుకొచ్చారో లేదో పిల్లలని అడగండి, ఆ తరువాత ఈ రోజు ఇంటి పనిని సంపూర్తి చేసుకు రావడానికి మరిన్ని ఆలోచనలకొరకు చర్చించండి.

యాకోబు.1:22 – "మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్య ప్రకారము ప్రవర్తించువారునై యుండుడి."

**చర్చించుటకు ప్రశ్నలు**


పిల్లలు పెద్దవాళ్లుగా ఎదుగుచున్నప్పుడు, వారు జీవితములో క్లిష్టమైనవాటిని చూడడం మొదలు పెడతారు మరియు వారు బైబిలునుండి నేర్చుకొనిన విషయాలను తమ స్వంత జీవితాలకు అన్వయించుకోవడానికి చాలా ఇబ్బందిని ఎదుర్కొంటారు. ఈ కారణముచేతనే, పెద్ద విద్యార్థుల కొరకు ప్రశ్నోత్తరాల విభాగాన్ని పెట్టియున్నాం. ఈ విభాగము ద్వారా వారికి సహాయము చేయుటకు మరియు వారి నిజ జీవితములో వాటిని అన్వయించుకొను విధంగా వారికి సహాయపడుతుంది.

ప్రశ్నలకు సమాధానాలు అప్పటికప్పుడే ఇవ్వకండి గాని విద్యార్థులు కూడా తమ బుర్రలకు పదును పెట్టనివ్వండి, వారు చక్కగా నేర్చుకొనిన వాటిని జ్ఞాపకము చేసికొనుటకు వారికి అనుమతినివ్వండి. సాధ్యమైతే జవాబు చెప్పకుండా, వారిని చర్చించుకొను విధంగా నడిపించండి. తద్వారా వారంతటికి వారే ఒకే విధమైన ఆలోచనలకు వస్తారు. చారిత్రాత్మక బైబిలు వాస్తవాలను గూర్చి మాత్రమె కాకుండా ఈ రోజుకు వారు జీవితములో అన్వయించుకొను విధముగా ఆలోచించుటకు వారిని ప్రోత్సాహపరచండి. మీ తరగతిలో నమ్మకత్వమనే వాతావరణాన్ని పెంపొందించండి, తద్వారా విద్యార్థులు తప్పు చేస్తామనే లేక చెబుతామనే భయములేకుండా వారు ఆలోచించినది చెప్పుటకు భద్రతా భావాన్ని కలిగియుండునట్లు తయారు చేయండి. ఈ ప్రశ్నలన్నిటికీ వారు యదార్థముగాను వ్యక్తిగతముగాను స్పందించుట ద్వారా వారు ఎక్కువగా ఎదుగుతారు మరియు పరిపక్వత చెందుతారు.

## దానియేలుతో నాటికలు



ఇతర కేంద్రాలలో ఉపయోగించిన సమయాన్ని ఈ కేంద్రములోను ఉపయోగించుకొని 2 చర్యలను చేయడం జరుగుతుంది. మొదటిది దానియేలుతో నాటిక, ఆ తరువాత పాఠమును బాగా అర్థము చేసుకునేందుకు సహాయము చేయుటకు ఏదైనా ఒక చర్య. పరిశుద్ధ గ్రంథమందున్న మన స్నేహితులైన దానియేలు మరియు ఎస్తేరులతో మన పిల్లలు ఎంతో వినోదాన్ని పొందుతారు. ఈ పాత్రలను పోషిస్తున్న నటులను వినోదాత్మకంగా లేక హాస్యాస్పదమైన రీతిలో తయారు చేయుటకు ఆలోచించండి. విశాలమైన బబులోను, మాదియా మరియు పర్షియా సామ్రాజ్యాలలో దానియేలు అత్యున్నత అధికారియైయుండెను. ఎస్తేరు పర్షియా సామ్రాజ్యానికి అందమైన రాణియైయుండెను. నాటిక కొరకు మేము కొన్ని కథలను ఇచ్చియున్నాము. ఉపాధ్యాయునితో ఇంటర్వూ చేయునప్పుడు నాటికకు కావలసిన చేర్పులు మార్పులు చేసుకోవడానికి వెనుకాడవద్దు. మీకు కావలసినంత ప్రజలు దొరికినట్లయితే, మీరు షద్రక్, మేషాక్, మరియు అబెద్నెగో లేక రాజైన నెబుకద్నెజరును కూడా తయారు చేసుకొనవచ్చును.



నాటిక కేంద్ర విభాగమైన తరువాత పిల్లలతో చర్యను ఆరంభించండి. ఇక్కడ చేయవలసిన చర్య ఏమనగా వారు నేర్చుకున్నవాటిని ఆచరణలో పెట్టడానికి సహాయము చేయడానికి ఉపయోగపడే వినోదాత్మకమైన ఉపకరణము. ప్రతి యొక్క చర్య ఆ రోజు పాఠమునుబట్టి ఉంటుంది. ఇక్కడ జరిగించే చర్య గొప్ప విషయము ఏమనగా అది కేవలము వినోదమే కాదు గాని పిల్లలు పలువిధాలైన పరిస్థితులు ఎదుర్కొనినప్పుడు వారు ఏమి చేయాలో ఆలోచించుటకు మరియు ప్రతిస్పందించుటకు ఆలోచించే గొప్ప అవకాశమును కూడా కల్పిస్తుంది.

## సామ్రాజ్యములో హస్తకళాకృతులు



సామ్రాజ్యమనే కేంద్రములో హస్తకళాకృతులు చేయునప్పుడు మీరు చాలా ఎక్కువ వినోదాన్ని కలిగియుంటారు, చాలా సులభమైన హస్తకళాకృతులతో కళా విభాగములో సృజనాత్మకతను ఆచరించడానికి మంచి సమయాన్ని కలిగియుంటారు.

చిన్నల కొరకు, పెద్దలకొరకు వారి వారికి తగినట్లుగా ప్రతియొక్క హస్తకళాకృతిని తయారు చేయడము జరిగింది; వాటినన్నిటిని సమకూర్చడములో వారు ఎంతగానో సంతోషిస్తారు మరియు వారికి వ్యక్తిగతంగా మంచి స్పర్శను ఇస్తుంది.




## ఆటల తోట

విబిఎస్ కార్యక్రమము ఆటలు లేకుండా సంపూర్ణము కాదు! ఈ కేంద్రములో ఎంతో ఆసక్తికరమైన, ఉత్తేజకరమైన ఆటలను కనుగొంటారు. పిల్లలు వాటినిబట్టి ఎంతగానో సంతోషిస్తారు మరియు వారు చాలా సులభంగా ఆడుకుంటారు కూడా. అతీ సులభంగా గుర్తించడానికి వీలుగా ఉండేటట్లు ఆటలకు సులభమైన, తక్కువ ధరకు వచ్చే వస్తువులే కావాలి. ఈ అనుభవాలన్నీ ఈ వినోదాత్మకమైన విబిఎస్ కార్యక్రమములో పొంది ఆనందించండి.

## రాజరిక విందు భోజనము



ఈ కేంద్రములో మీరు ప్రతి యొక్క పాఠమును అనుసరించి ఆరోగ్యకరమైన, రుచికరమైన, మరియు వినోదాత్మకమైన వంటకాలను లేక అల్పాహారాలను వడ్డించవచ్చును. వారికి చాలా సులభముగాను మరియు తక్కువ ధరతో చేయగలిగిన పదార్థాలను చేయుటకు మీకు మీరే నిర్ణయము తీసుకోవచ్చు. కేవలము తినడానికి మాత్రమె కాకుండా, పాఠమును మరిఎక్కువగా అర్థము చేయించుటకు ఇంకొక వినోదాత్మకమైన చర్యగా పిల్లలచేత తిండి పదార్థాలను తయారు చేయనివ్వండి.

# అదనపు ఆలోచనలు

### ఇటుకల సన్నివేశము


అలంకరణ కొరకు ఇటుకల గోడలు, రాజభవన గోడలను తీర్చిదిద్దడం





### చర్యల చక్రం

పిల్లలు బాగా నేర్చుకునే విధంగా క్రియలతో కూడిన వచనాలను వ్రాయగలిగిన రోలేట్ చక్రాన్ని తయారు చేసుకోండి. దానిని మీ గదిలో ఎక్కడైనా పెట్టుకోండి. ఇది పిల్లలకు మాట్లాడే అలంకరణగా ఉంటుంది.




### అట్టపెట్టెతో ఒంటె

మీరు పిల్లల బల్లలైనా లేక వారు చర్యలను జరిగించు బల్లలనైనా అలంకరించుటకు మీరు చిన్న చిన్న ఒంటెలను తయారు చేసుకోవచ్చు.



### కొలిమి లేక అగ్నిగుండం

గదిలో అలంకరణలో భాగముగా 2వ పాఠము కొరకు అట్టపెట్టె నుండి కొలిమి లేక అగ్నిగుండమును తయారు చేయండి.  ఇది పిల్లలకు ఎంతో వినోదాన్ని పంచుతుంది.

### రాజభవనములో రాత్రి భోజనము


మీరు పిల్లలకు కిరీటములు భోజనపు బల్లను ఒక మంచి బట్టతో అలంకరించవచ్చు. పిల్లలు మంచి రుచికరమైన అల్పాహారాలను భుజిస్తున్నప్పుడు, వారు రాజభవనములో తింటున్నామనే భావనలో ఉండిపోతారు.



### చిత్ర పటము

పిల్లలు ఫోటోలు దిగడానికి ఒక స్థలమును ఎన్నుకోండి. తద్వారా వారు సెల్ఫీలు దిగుతారు.








### సింహాల బోను

బోను గోడలుగా కనిపించే విధంగా అట్టపెట్టెకు లోపలి భాగములో అన్ని వైపులా బూడిద రంగుగాని లేక గోధుమ రంగుగాని వేసి అలంకరించండి. ఆ పెట్టెలో సింహాల బొమ్మలు, దానియేలు బొమ్మను వేయండి. ఇది మీకు 5వ పాఠములో వస్తుంది. ఇది మీ తరగతి గదిని అలంకరించుకొనుటలో ఒక భాగము. మీరు దీనిని ఏదైనా ఒక చర్య కొరకు వినియోగించుకొనవచ్చును.





### రాజ సింహాసనం

సింహాసనంలా ఉండే విధంగా చేర్లను అలంకరించండి.





### కాగితపు తోటలు

బబులోనుయొక్క వ్రేలాడదీయబడిన తోటలు తరగతి గదులను అలంకరించుకొనుటకు మాదరిగా ఉన్నవి. వారు బబులోనులో ఉన్నట్లుగా పిల్లలందరూ ఊహించుకుంటారు!

### పాతకాలపు అలంకరణలు

కునీఫార్మ్ హస్తకళలలను (cuneiform crafts) గూర్చి మీ పిల్లలకు చెప్పండి. వాటిని గది అంతటా అతికించమని చెప్పండి.



### కాగితపు మంటలు

రకరకాల రంగుల దుప్పట్లను నేల మీద వృత్తాకారములో పరిచి, వాటి మీద రకరకాల తల దిండ్లులను పెట్టి, వాటి మధ్యన తయారు చేసిన కాగితపు మంటలను పెట్టండి. ఈ అద్భుతమైన విబిఎస్ కార్యక్రమమైన “ఒంటె సాహసాలు” యొక్క కథానాయకుల జీవితాలను గూర్చి వారికి చెప్పుటకు ఈ స్థలమును ఉపయోగించుకొనండి.



# 1. ధైర్యం దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది
## దానియేలు 1 : ఒక క్రొత్త ఇల్లు మరియు పాఠశాల

### ఆసక్తి పుట్టించు సైగ / చప్పట్లు 1

"ధైర్యము దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది."

1. "ధైర్యము" = పిడికిళ్ళు బిగించి రెండు చేతులు పైకెత్తడం
2. "దేవునిని" = రెండుసార్లు చప్పట్లు
3. "ప్రథమ స్థానములో ఉంచుతుంది" = ఆకాశమువైపుకు చూపించుట

### కంఠత వాక్యము – 1

రోమా పత్రిక 12:2 "మీరు ఈ లోక విధానాలను అనుసరించవద్దు. మీ మనసు మారి నూతనమై, రూపాంతరం పొందడం ద్వారా మంచిదీ, తగినదీ, పరిపూర్ణమైనదీ అయిన దేవుని చిత్తాన్ని పరీక్షించి తెలుసుకోండి."

### నాటిక 1 : ఒంటె పందెం

కేమేలియా సన్నివేశములోనికి వస్తుంది : వావ్, అక్కడున్న ఒంటెలను చూడు! ఒంటెల ఈ పెద్ద పందెమును నేను చూచుటకు నేను చాలా సంతోషిస్తున్నాను. వ్యాక్, ఏంటి ఆ వాసన?

కేమ్లాట్ సన్నివేశములోనికి వస్తాడు : క్షమించండి, నేను ఈ రోజు అత్తరు పూసుకోవడం మరచిపోయాను. నేను చాలా బలంగా ఉంటాను. మీ పేరు ఏమిటి మేడం?

కేమేలియా : నేను కమేలియాను. మరి, మీరు సార్?

కేమ్లాట్ : నేను కేమ్లాట్, పరుగు పందెముకు సిద్ధంగా ఉన్నాను! ఈ సంవత్సరమంతా పాల్గొంటూనే ఉన్నాను : పరుగెడుతూ పరుగెడుతూ పరుగెడుతూ పరుగెడుతూనే ఉన్నాను, బహుశః వచ్చేవారము కొన్ని నీళ్ళు త్రాగుతాను, పరుగెత్తే జిఫ్స్.ను గూగుల్ చేస్తాను, పరుగెత్తడమును గూర్చే కలగంటూ పరుగెత్తుతూనే ఉంటాను....

కేమేలియా : వావ్, మీరు ఎక్కువగా పరుగెడుతూ ఉన్నారు! మీ వెనుకాల ఎవరు ఉన్నారు?

కేమ్లాట్ : రోబోట్ బడ్డి మరియు నేను ఇద్దరం కలిసి సంఖ్య 7, చూడు? అయితే నా రోబోట్ నా యజమానివలే ఉన్నాడని నేను ఎందుకో ఎప్పటికి అనుకోలేదు. హాలో, బలముగా ఉండడానికి మరియు వేగంగా పరుగెత్తడానికి ఏదో పిల్ గురించి అక్కడున్న పెద్ద పెద్ద ఒంటెలు మాట్లాడుకోవడం నేను విన్నాను. బహుశః దాని పేరు శ్రేడాయడ్? బ్లేఫాయిడ్? జేఫలాపాయిడ్? అని అనుకుంటున్నాను (ఇక్కడ కేమ్లాట్ స్టేరాయిడ్ అనే పదాన్ని తప్పుగా పలుకుతుంది.) ఒక చిన్న మోసం ఇతరులను అంత పెద్దగా బాధించదు, బాదిస్తుందా? నేను పట్టుబడలేదు... నేను చాలా ఫాస్ట్, హహహా!

కేమేలియా : అయితే ఇది ఇతరులకు అన్యాయము. మీరు చేయగలిగింది మీరు చేయండి, దేవునికి లోబడుట ద్వారా ఆయనను ప్రథమ స్థానములో ఉంచండి, ఇతరులతో కూడా న్యాయంగానే ఉండండి.

మీరు గెలుస్తారా, ఓడిపోతారా అనేది పక్కకు పెట్టండి, దేవుడు మీకు తోడై ఉంటాడు. అదే గదా మనం పొందుకునే గొప్ప విజయం?

కేమ్లాట్ : (సిగ్గు పడుతూ) మీరు చెప్పేది నిజమే. మంచిది, ఆరంభ పంక్తి నుండి నేను పరుగెత్తాలి! (ఆరంభ పంక్తిని దాటిన వెంటనే, జారి క్రిందకి పడిపోతాడు) నాకు పరువాలేదు, ఏమి కాలేదు!

కేమేలియా : ఇదంతా బాగా జరుగుతోందని నేను అనుకుంటున్నాను! (కేమిలియా వేదికనుండి తన స్నేహితుని కొరకు కేరింతలు పెడుతుంది)

ప్రకటించువాడు : వారు ఆగిపోయారు! 3వ సంఖ్యగల వ్యక్తి బరిలో ఉన్నాడు, 1వ సంఖ్యగల వ్యక్తి కూడా ముందు బరిలో ఉన్నాడు. 27వ సంఖ్యగల వ్యక్తీ కూడా బరిలో ఉన్నాడు! 3వ సంఖ్యగల ఒంటె తన స్థానాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నం చేస్తోంది. ఇంకా కేవలం 100 మీటర్లు మాత్రమె .... 27వ సంఖ్యగల వ్యక్తి 1వ సంఖ్య వ్యక్తిని దాటిపోయాడు... మరియు 3వ సంఖ్యగల వ్యక్తి గెలుపు పొందాడు! 27 మరియు 1వ సంఖ్యగలవారు గెలుపు చాలా దగ్గరలో తప్పిపోయారు.

కేమ్లాట్ గస పెడుతూ వచ్చింది.

కేమిలియా : ట్రాక్ మీద మీరందరూ చాలా వేగముగా పరుగెత్తారు! చూడడానికి చాలా బాగున్నింది. పరుగు పందెం ఎలా జరిగింది?

కేమ్లాట్ : గెలుపు పొందేంత దగ్గరికి కూడా వెళ్ళలేదు. నేను 4వ స్థానములో వచ్చాను.

ప్రకటించువాడు : ఆగండి! ఇక్కడ మాకు వచ్చిన సమాచారముతో ఒక పెద్ద భంగం జరిగింది, కొన్ని ఒంటెలు బాగా పరుగెత్తడానికి ఏమో అధికంగా తీసుకున్నాయి. 3, 27, మరియు 1 సంఖ్యలుగల ఒంటెలు అనర్హులుగా నిర్ణయించడమైనది! 7వ సంఖ్యగల ఒంటె ఈ పోటిలో గెలిచింది!

కేమిలియా : కేమ్లాట్ నువ్వు గెలిచావు!

కేమ్లాట్ : వావ్!! దేవునికే మహిమ కలుగునుగాక! కేమిలియా నీ సహాయము కొరకు వందనాలు. నేను నాకున్న నిజాయితీని పోగొట్టుకున్నాను, గాని దేవునికి మహిమ తీసుకువచ్చే విధానములో నేను పరుగెత్తాను కదా అని నేను ఎంతగానో సంతోషిస్తున్నాను. ఉఫ్! నాకు బాగా దాహం వేస్తోంది! (వేదిక వెనుకాల తన ముక్కును ఒకసారి లోపలికి ముంచి, 1 చిన్న గుటక నీళ్ళను తీసుకోనివ్వండి.) ఈ వారమంతా ఆ నీళ్ళే చాలు. ఇప్పుడు నాకు ఆకలి వేస్తోంది.

## ముఖ్య పాఠం 1

దేవుని కొరకు ధైర్యముగా ఎలా ఉండాలో మనమందరమూ నేర్చుకునే ఈ విబిఎస్ కార్యక్రమానికి సుస్వాగతం! ఎంతో కాలం క్రితం ఇశ్రాయెలీయులందరూ రాజైన నేబుకద్నేజరు ద్వారా బబులోనుకు చేరగొనిపోయారు. ఇది ఎంత దారుణమో ఆలోచించండి! దేవునిని గూర్చి ఎరుగనటువంటి ప్రజల మధ్యలో వేరొక పరాయి దేశములో దేవుని ప్రజలు జీవించేవారు. అదేవిధంగా, మనము కూడా దేవునిని గూర్చి ఎరుగనటువంటి ప్రజల మధ్యలో లేక లోకములో జీవిస్తున్నాము మరియు ఆయనను అనుసరించుటకు ప్రయత్నిస్తున్నాము. అయితే దేవుడు బబులోనులో తన ప్రజలైన ఇశ్రాయేలీయులతో ఉండి, అనేకమైన అద్భుత కార్యములను చేశాడు; అదేవిధంగా, ఈ చెడిపోయిన ప్రపంచములో ఆయన మనతో కూడా ఉన్నాడు. "ధైర్యము దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది!" అని అందరు చెప్పండి.

మీరు చదువుకునే పాఠశాల వద్ద మీరు ఎప్పుడైనా పేర్లను పిలిచారా, లేక ఎవరైనా పేర్లను పిలుస్తుంటే మీరు చూశారా? మీరు చేసే క్రియలు మన దేవునికి విరుద్ధంగా ఉన్నాయని మీ ఉపాధ్యాయులు ఎప్పుడైనా చెప్పారా? మీరు ఏదైనా తప్పులు చేయాలని మీ చుట్టూ ఉన్నటువంటి ప్రజలు మీ ఒత్తిడి తీసుకువచ్చి ప్రయత్నము చేశారా? ఇవన్ని బబులోనులో జరిగాయి. రాజైన నేబుకద్నేజరు ఇశ్రాయేలునుండి మంచి యౌవ్వనులను తీసుకున్నాడు మరియు వారిని బబులోను విశ్వవిద్యాలయములో చేర్పించాడు. రాజుకు ఎలా సేవలు చేయాలో నేర్చుకోవడానికి అక్కడ వారిని వదిలిపెట్టాడు. ఆ యౌవ్వనులలో దానియేలు, హనన్యా, మిషాయేలు మరియు అజర్య. "ధైర్యము దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది!" అని అందరు చెప్పండి.

రాజు వారి పేర్లను మార్చి వేశాడు, దేవుని ధర్మశాస్త్రమునుండి విభిన్నమైన ఆలోచనలు వారికి చెప్పాడు, మరియు వారికి విభిన్నమైన ఆహారాన్ని ఇచ్చాడు. ఈ యౌవ్వనులు వారిని వేరేపేర్లతో పిలవడమును అనుమతించారు మరియు వారి సూచనలిస్తున్నవారి మాటలను బాగా వింటున్నారు, అయితే ఆహార విషయములోనూ వారు తమ విలువల కొరకు నిలబడ్డారు, ఎందుకంటే దానిని అనుమతించడం ద్వారా వారు నేరుగా దేవుని ఆజ్ఞలకు అవిధేయత చూపుతున్నట్లే. అదే విధంగా, లోకము మనలని అబద్ధం ఆడేవిధంగా చేస్తుంది, మనలను మోసం చేసే విధంగా చేస్తుంది, దొంగతనం చేయునట్లుగా ప్రేరేపిస్తుంది, ఇతర ప్రజలను చిన్నచూపు చూసే విధంగా చేస్తుంది, లేక దేవునికంటే ఎక్కువగా వస్తువులను ఆరాధించునట్లుగా చేస్తుంది. వాటినన్నిటిని మనము చేయకూడదని దేవుడు మనకు చెప్పాడు మరియు లోకమునుండి మనకు ఎంత ఒత్తిడి వచ్చినా దేవునికే విధేయత చూపాలి. “ధైర్యము దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది!” అని అందరు చెప్పండి.

దానియేలు నిలువబడిన నేల మీద దానియేలు బహు వివేకముగలిగిన జ్ఞానియైయుండెను. 10 రోజులు వారు తీసుకునే ఆహారము పని చేస్తుందో లేదో అని పరిక్షించుటకు అతను ఒక మనిషిని వారిపై అధికారిగా ఉంచెను. మీరున్న స్థలములో దేవుని కొరకు నిలువబడి, ఆయనకు విధేయత చూపుటను గూర్చి జ్ఞానము కొరకు మీరు దేవునిని అడగాలి. “ధైర్యము దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది!” అని అందరు చెప్పండి.

కళాశాల ముగించుకున్న తరువాత, ఈ యౌవ్వనులు రాజు సేవలోనికి ప్రవేశిస్తారు, ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేస్తారు. రాజ్యములో ఉన్నత స్థానాలకు వెళ్ళిపోయి, ప్రజలందరికొరకు ఏది మంచిదో వాటిని చేయు శక్తిగలవారు అయ్యేంత గొప్ప పనిని వారు చేశారు. యేసును విశ్వసించిన మనమందరం లోకానికి వెలుగైయున్నాము అని యేసు చెప్పియున్నాడు. ప్రపంచానికి దేవుని వెలుగును మీరు చూపించగలిగిన స్థలములో దేవుడు మిమ్ములను ఉంచబోవుచున్నాడు. మీరు రాజకియాలలోనికి, వ్యాపారాలలోనికి, ఇంజనీరింగ్.లోనికి మరియు తాంత్రిక పనులలోనికి వెళ్ళిన, వైద్య రంగములోనికి, ఇంట్లో పిల్లలను చూసుకున్న, క్రీడాకారులైన, కాపరి సేవలోనికి వెళ్ళిన, మిషనులోనికి వెళ్ళిన, ఉపాధ్యాయులైన, లేక కార్యములు నిర్వహించువారైనా, ఇంకా మొదలగు రంగాలలోనికి మీరు వెళ్ళినా మీరు వెలుగుగా ఉండునట్లు దేవుడు సహాయము చేస్తాడు.  దేవుడు మిమ్ములను ఇప్పటికిని ఇంట్లోను, పాఠశాలల వద్దను ఉపయోగించుకుంటున్నాడు. ఇతరుల కొరకు ఈ ప్రపంచమును మరింత మెరుగు చేయడానికి మీ పొరుగువారిలో మిమ్మును వాడుకుంటాడు. మీరు ఏమి చేస్తున్నారన్నది ముఖ్యము కాదు గాని ఏది ఏమైనా దేవునిని ప్రథమ స్థానములో ఉంచి, ఆయనకు విధేయత చూపాలి. “ధైర్యము దేవునిని ప్రథమ స్థానములో ఉంచుతుంది!” అని అందరు చెప్పండి.

## కేంద్రాల చుట్టూ తిరుగు

సామ్రాజ్యములో హస్తకళలు 1

### హృదయం

## కావలసిన వస్తువులు :

*కర్లీ రిబ్బన్, 50 సెం.మీ.

*కాగితపు హృదయం

*బైబిలు కంఠతతో కూడిన వాక్యము

*అంటు (గ్లూ)

*రంగులు






## సూచనలు


*హృదయపు ఆకారాన్ని మరియు జెండాను కట్ చేయండి. మీకు నచ్చిన రంగులతో వాటికి రంగులు వేయండి.


*హృదయాన్ని తీసుకోని రెండు వైపులా రిబ్బన్ అంటించి ఒక వృత్తాకారము వచ్చేటట్లు చూసుకొండి. ఆ రిబ్బన్.కు మధ్యలో జెండా ముక్కను అతికించండి.


## రాజభవనములో తరగతి 1















| | |
|---|---|
| 5 | 1 |
| 14 | 4 |
| 6 | 7 |
| 12 | 11 |
| 8 | 13 |
| 9 | 2 |
| 10 | 3 |



## ప్రశ్నోత్తరాలు 1

1. **ఎటువంటి తప్పుడు పనులు "పరవాలేదు (లేక, ok)" అని అనిపిస్తాయి, ఎందుకంటే "వాటిని ప్రతియొక్కరూ చేస్తారు"?**

   ఉదాహరణలు : మిఠాయిలను దొంగలించడం, చెత్తను గాలికి ఎగరవేయడం, శిక్షను తప్పించుకోవడానికి అబద్ధం ఆడటం, మీరు నెరవేర్చలేని ప్రమాణాలు చేయడం.

2. **రాజభవనపు అధికారులు ఈ అబ్బాయిలనే ఎందుకు నియమించుకున్నారు? వారిలో ప్రజలు చూసిన దానికంటే భిన్నముగా దేవుడు వారిలో దేనిని చూశాడు?**

   వారు ఇశ్రాయేలీయులలో చాలా వివేకులై, ఉత్తములైయుండిరి. దానియేలు.1:3-4. దేవునికి వారు నమ్మకస్తులుగా ఉంటారని దేవుడు వారిలో నమ్మకత్వాన్ని చూశాడు. వారికి కావలసిన సామర్థ్యాలు ఆయన మాత్రమె వారికి ఇవ్వగలడు. దానియేలు.1:17.

3. **దేవుడు మీకు ఏమి ఇచ్చాడు?**

   ఉదాహరణలు : గలతీ.5:22-23 ఆత్మ ఫలము, తలాంతులు, సామర్థ్యాలు, స్వాస్థ్యము.

4. **"దేవునిని ప్రథమ స్థానములో పెట్టడం" అంటే ఎలాగుంటుంది?**

   ఉదాహరణలు : ఒప్పుకోవడం మరియు అణకువ కలిగియుండడం, ఇతరులతో సమాధానపడటం, స్నేహితులకంటే ఎక్కువగా దేవునికి విధేయత చూపడం.

5. **కథలో ప్రజలందరూ ఏమైయున్నారు?**

   జవాబు : రాజైన నేబుకద్నేజరు, దానియేలు, హనన్యా, మిశాయేలు, మరియు అజర్యా (లేక బెల్తెషేజరు, శద్రక్, మేషాక్, మరియు అబెద్నెగో)

## ఇంటిపని – 1

దేవునికి విధేయత చూపడానికి మీకు చాలా కష్టమనిపించేదానిని గూర్చి ఆలోచించండి. సహాయము కొరకు దేవునిని అడగండి, ఆ తరువాత ఆ రోజంతా అయనకు విధేయత చూపండి.

ఉపాధ్యాయాలు : దానియేలు తానున్న సామ్రాజ్యములో ఎంతో బిజీగా ఉన్నత అధికారాన్ని చేపడుతూ ఉన్నప్పటికిని సమయాన్ని తీసుకుని, తన జీవితమును గూర్చి మనదగ్గర చెప్పడము ఎంతో ఆసక్తిదాయకం కదా. ప్రతియొక్కరూ దానియేలు గారెని దయచేసి ఆహ్వానించండి.

దానియేలు : హాయ్ హలో, అందరు బాగున్నారా! నేను దానియేలును, నేను మిమ్ములను కలవడం నాకెంతో సంతోషంగా ఉంది. విద్యార్థులందరితో నిండిన తరగతితో ఇంటర్వ్యూ ఉందని, దానికి మనము వెళ్లాలని నా సహకారి నాతో చెప్పినప్పుడు నాకు చాలా చాలా సంతోషంగా ఉన్నింది. మీరందరూ చాలా బలవంతులు! దేవుడు మీ కొరకు సిద్ధము చేసిన గొప్ప గొప్ప అద్భుత కార్యాలును గూర్చి మీకు పెద్దగా ఆలోచనలు లేవు. నాకు కొరకు దేవుడు కలిగియున్న ప్రణాళికలు ఎట్టివో నాకు కూడా తెలియవు. ఇప్పుడు మనం చూద్దాం.... నేను చిన్న బాలుడుగా ఉన్నప్పుడు, నేను మరియు నా స్నేహితులు ఇశ్రాయేలులో జీవించేవారము. మేము దేవుని ప్రజలము, అయితే ఇశ్రాయేలీయులలో అనేకులు మాట్లాడని, వినని, ఏమీ చేయని తప్పుడు దేవతలను ఆరాధించేవారు. నేను ప్రశస్తమైన కుటుంబమునుండి వచ్చాను మరియు దేశాలన్నిటిని జయించుకుంటూ మా వరకు వస్తున్న రాజైన నేబుకద్నేజరును గూర్చి అనేకమైన వార్తలను మేము వింటూ వచ్చాము. “మనము ఎవరిచేతనూ ఓడిపోకూడదు” అని మా ప్రజల నాయకులు చెబుతూ వచ్చేవారు. మీరు ఏమి చేసినా, మీరు అవిధేయత చూపిన, మిమ్ములను దేవుడు కాపాడుతాడని తప్పుడు ప్రవక్తల మాటలను వింటూ వచ్చేవారు. యిర్మియా మరియు మనకొంతమంది మనమందరమూ నేబుకద్నేజరుచేత జయింపబడి, చెరకు వెళ్లిపోతామని చెబుతూ వచ్చారు. మేమందరమూ చనిపోబుతున్నామని లేక బానిసలుగా కాబోతున్నామని నేను అనుకున్నాను... వాళ్ళు వచ్చి నన్ను మరియు నా స్నేహితులలో కొంతమందిని పట్టుకొని బబులోను విశ్వవిద్యాలయానికి తీసుకు వెళ్తున్నప్పుడు పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకొనండి! 3-సంవత్సరాల డిగ్రిని మేము చదివిన తరువాత రాజుకు సేవ చేసే అవకాశము దొరుకుతుంది. దేవుడు మమ్ములను ఎటువంటి పరిస్థితిలో పెట్టినా మేము దేవునికి నమ్మదగినవారుగానే ఉండాలని మేము నిర్ణయించుకున్నాము. అవును, కొన్నిమార్లు ఇదనుకుంటే చాలా కష్టంగా ఉంటుంది, మన దేవునిని ఘనపరిచే పేర్లను మార్చి తప్పుడు దేవుళ్లను ఘనపరిచే పేర్లను ఎప్పుడైతే పెట్టారో అప్పుడు చాలా కష్టమనిపించింది. ఉదాహరణకు నా క్రొత్త పేరు బెల్తెషజరు. మొట్ట మొదటిసారిగా ఆ పేరును నాకు పెట్టినప్పుడు నేను దానిని ఉచ్చరించలేదు. పాఠశాలలో చాలా విచిత్రమైన మతాలను కలిగియున్నారు గాని మేము తినకూడని భోజనమును తినమని మాకు చెప్పినప్పుడు, మేము హద్దు మీరుతున్నామని నిర్ణయించుకున్నాము. మేము ఎక్కడున్నామనే ప్రశ్నతో సంబంధము లేకుండా దేవునిని ప్రథమ స్థానములో ఉంచాలని నిర్ణయించుకున్నాము, మేము ఒంటరిగా మిగిలిపోయిన పరువాలేదు ఆయనకే విధేయత చూపాలని నిర్ణయించుకున్నాము. మాపైన అధికారిగా ఉన్నటువంటి వ్యక్తి మా ఆహారాన్ని మార్చడానికి భయపడ్డాడు. కొన్ని రోజుల వరకు దీనిని ప్రయత్నించమని నేను ఆ వ్యక్తిని అడిగాను, అది పని చేసింది! దేవుడు మాకు తోడైయుండి, మాకు సహాయము చేశాడు. మేము ఇతర యౌవ్వనులకంటే ఎంతో ఆరోగ్యముతో ఉండేవారము, మరియు పాఠశాలలో కూడా మేము బాగుగా ప్రవర్తించడానికి దేవుడు మాకు ఎంతగానో సహాయము చేశాడు. డిగ్రి పూర్తీ చేసుకున్న తరువాత, మాకు రాజుతో ఉద్యోగానికి సంబంధించిన ఇంటర్వ్యూ ఏర్పడింది.

ఇది ఎలా ఉన్నిందంటే నా కుటుంబమంతా ఇశ్రాయేలు రాజును సందర్శించుటకు వెళ్ళినప్పుడు దృశ్యములాగా అనిపించింది. అయితే పిలిచే విధానాలు బబులోనులో కొంచెం విభిన్నంగా ఉంటాయి. ఏది ఏమైనా, రాజు తన సేవలోనికి మమ్ములను తీసుకున్నాడు, మరియు అప్పటినుండి మేము సామ్రాజ్యములో సేవిస్తూనే వస్తున్నాము.

ఉపాధ్యాయులు : ఆ సామ్రాజ్యములో అతి ఉన్నతమైన అధికారిగా మారుతావని నీకు తెలుసా?


దానియేలు : లేదు, అస్సలు ఊహించలేదు. ఎవరైనా గొప్పగా మారాలని అనుకోవద్దు లేక ప్రయత్నించవద్దు, అయితే దేవునిని ప్రథమ స్థానములో పెట్టడం దృష్టిసారించి, మీ పనులు మీరు చేసుకుంటూ వెళ్తూ, నమ్మకంగా ఉంటె అంతే చాలు. ప్రజలు ఆ ప్రవర్తనను గమనిస్తారు మరియు దేవుడు కూడా కార్యము జరిగిస్తాడు.

ఉపాధ్యాయులు : ఈ రోజు మా మధ్యకు వచ్చినందుకు చాలా నిండు వందనాలు దానియేలు గారు!! మీరు ఆ సామ్రాజ్యమును నడిపించుటలో మీకు తీరికే ఉండదు. మేము మిమ్మును రేపు కలుసుకుంటాం.

## చర్య 1


### *ప్రాధాన్యతలు*

ఇక్కడ ప్రక్కన చూపబడిన పిరమిడ్ చిత్రమువలెనె పిల్లలు కూడా ఒక కాగితము మీద వ్రాయమని చెప్పండి, ఆ పిరమిడ్ చిత్రములో వారి జీవితములో 5 ప్రాముఖ్యమైన ప్రాధాన్యతలను వ్రాయమనండి. మొట్ట మొదటిది వ్రాయక మునుపు, మొట్ట మొదటి స్థానములో దేవునిని పెట్టమని వారిని ప్రోత్సాహపరచండి. దేవునిని (ఆయన రక్షకుడు, మార్గదర్శి, బలవంతుడు, ఆయన మంచివాడు, మనలను ఎక్కువగా ప్రేమించువాడు, మొదలగువాటిని వ్రాయండి.) గూర్చి బైబిలు ఏమి చెబుతుందో వాటిని వారికి జ్ఞాపకము చేయండి. ఆ తరువాత పిల్లలు వ్రాయుటకు ముందుకు కొనసాగుతారు మరియు ఇతర ప్రాధాన్యతలు కూడా పంచుకుంటారు.



## రాజు విందు భోజనం 1

### *స్యాండ్ విచ్ కిరీటం*



*పదార్థాలు :*

- ఒక రొట్టె ముక్క (బ్రెడ్ ముక్క)
- కాగితం
- కత్తి
- వాటిలో పెట్టడానికి మీకు ఇష్టమైన ఆహారం (హాం, కూరగాయలు, లేక జాం)

సూచనలు :

1. కాగితముతో కిరీటం నమూనాను తయారు చేయండి.
2. రెండు బ్రెడ్ ముక్కలతో (రొట్టె ముక్కలతో) స్యాండ్ విచ్ తయారు చేసి, వాటిలో మీకిష్టమైన పదార్థమును నింపండి.
3. స్యాండ్ విచ్ మీద కాగితముతో చేసిన కిరీటం నమూనాను ఉంచి, దానిని కత్తిరించండి.

***రెడీ! ఇప్పుడు మనము మన మొదటి రాజ భోజనము ఆరగించవచ్చు!***




## తోట ఆటలు 1

*లోకానికి వెలుగుగా ఉండుట*



తరగతిని రెండు బృందాలుగా (లేక, గుంపులుగా) విభజించుకోవాలి. వెలుగు బయటకు రాకుండా (జాగ్రత్త పడుతూ) ఏదైనా మందంగా ఉండే దాని క్రింద ల్యాంపును దాచి ఉంచండి. ఆ తరువాత, గదిలో ఉండే మెయిన్ లైట్ ఆఫ్ చేయండి మరియు ప్రతి గుంపులోనుండి ఒక్కొక్క విద్యార్థి వెలుగు కొరకు వెదకాలి. ఇతర విద్యార్థులను కూడా ఆటను ఆడడానికి ఆ ఆటను పునరావృత్తం చేయండి. మనము లోకానికి వెలుగైయున్నామని యేసు క్రీస్తు మనకు చెప్పిన విషయాన్ని వివరించండి, మనము వెలుగును దాచియుంచలేముగాని అన్ని పరిస్థితుల మధ్యలో దేవునికి విధేయత చూపాలి. దేవుని కొరకు మనము ధైర్యము కలిగియుండాలి!

*ఒంటె చెబుతోంది....*



"ఒంటెగా" ఉండటానికి ఉపాధ్యాయులుగాని లేక పిల్లలలో ఎవరైనాగాని ముందుకు వస్తారు. ఆ వ్యక్తి ప్రతియొక్కరిని ఆట, పాటలలోనికి, ఎగరడం, దూకడం, ప్రాకడం ఇలా ఒంటెలా అన్ని విధాలుగా నడిపిస్తారు. "ఒంటె చెబుతోంది..." అని యాక్షన్.కు ముందు అతను చెప్పినప్పుడు, మిగిలిన పిల్లలందరూ యాక్షన్ చేయాలి లేకపోయినట్లయితే వారు ఆటలోనుండి బయటకు వెళ్తారు. "ఒంటె చెబుతోంది... " అని అతను చెప్పి ఆరంభించకపోతే, పిల్లలందరూ యాక్షన్ చేయకూడదు, మరియు ఎవరైనా యాక్షన్ చేసినట్లయితే ఆ విద్యార్థి ఆటనుండి బయటకు వెళ్ళిపోతాడు. ఒంటెలా నటించడానికి ప్రతి విద్యార్థికి అవకాశము ఇవ్వండి. ఎక్కువ వినోదాన్ని పొందడానికి సూచనలు కూడా త్వరత్వరగా చేయండి.

# 2. ధైర్యము దేవునిని విశ్వసించునట్లు చేస్తుంది

దానియేలు 3 : అగ్ని పరీక్ష

## ఆసక్తినిపుట్టించుసైగచప్పట్లు 2

"ధైర్యము దేవునిని విశ్వసించునట్లు చేస్తుంది"

1. "ధైర్యము" = పిడికిళ్ళు బిగించి, తోటి విద్యార్థి పిడికిలితో డి కొట్టాలి
2. "దేవునిని" = రెండు చేతులు పైకెత్తి ఆకాశము వైపుకు చూపించాలి
3. "విశ్వసించునట్లు చేస్తుంది" = రెండు చేతుల పిడికిళ్ళను పైకి కొట్టి, మరలా కిందకి కొట్టాలి.

## కంఠత వాక్యము 2

కీర్తన 47:2 "అత్యున్నతుడైన యెహోవా భయంకరమైనవాడు. భూమి అంతటికీ ఆయన మహారాజు."

## నాటిక 2 : యుద్ధములో ఒంటె

కేమ్లాట్ : (వేదిక మొత్తం వెనక్కి ముందుకు మార్చింగ్ చేయుట) చెక్! 2,3,4, చెక్! 2,3,4...

కేమేలియా : నువ్వు ఏమి చేస్తున్నావు?

కేమ్లాట్ : నేను మార్చ్ చేస్తున్నాను. నువ్వు మార్చ్ చేయడం ఇంతక మునుపు చూడలేదా?

కేమిలియా : నువ్వు చేస్తున్నట్లుగా నేను చూడలేదు.

కేమ్లాట్ : మంచిది, ఈ రోజు మిలటరీలో క్రొత్త ఒంటె విభాగమును చేర్చుకుంటున్నారు. స్పష్టంగా, శత్రు గుర్రాలు మా వాసనను చూసి భయపడిపోయాయి.

కేమేలియా : ఓ. లేదు, మీరు చాలా దుర్గంధాన్ని కలిగియుంటారు, వారు మిమ్మును తీసుకుపోవాలి!

కేమ్లాట్ : నాకు తెలుసు గాని నేను ఆ యుద్ధములోనికి వెళ్ళడం నాకు ఇష్టము లేదు. అంటే, నేను నా దేశానికి సహాయము చేయాలనుకుంటున్నాను గాని నేను ఎవరికీ హాని తలపెట్టలేదు. నేను ఏమి చేయాలో నాకు అర్థము కావడం లేదు!... దిక్కు తోచడం లేదు.

కేమేలియా : నువ్వు ఏమి చేయబోవుచున్నావు?

కేమ్లాట్ : నేను గాలిలో ఎగరాలని ఆలోచిస్తున్నాను, అయితే ఎత్తు అంటే నాకు పడదు, భయము. ఓ, నేను దాచుకోవచ్చు, వారు కనుక్కోవడం చాలా కష్టం అవుతుంది. (వేదిక తెర క్రింద దాక్కొని ఉన్నట్లుగా నటించాలి, అప్పుడు తన తల, చెవులు బయటకు కనిపిస్తూనే ఉంటాయి.)

కేమేలియా : ఊమ్ ... నువ్వు నాకు కనబడుతూనే ఉన్నావు.

కేమ్లాట్ : వో! నీకు ఎక్స్ రే విజన్ కావాలి. నేను ఒక నెమలిలా మారువేషములో ఉండవచ్చు! (కేమ్లాట్ వెనుక చేతి ఫ్యాన్ పట్టుకోవాలి)

కేమేలియా : ఒక పెద్ద, వెంట్రుకలు, చెడుగా కనిపించే నెమలి.

కేమ్లాట్ : హలో! నెమళ్ళు గురించి అలా చెప్పడం మంచిది కాదు! మంచిది, ఉపయోగములేదు. దీనిని నుండి బయటకుపడే మార్గం నేను ఆలోచించలేకపోతున్నాను.

కేమేలియా : సహాయము కొరకు నువ్వు దేవునిని అడగాలి మరియు ఆయనకు ప్రార్థన చేయాలి! మనము మార్గమును ఆలోచించకపోయిన, ఆయన ఆలోచిస్తాడు.

కేమ్లాట్ : ప్రియమైన దేవుడా, దయచేసి నాకు సహాయము చేయు, నన్ను రక్షించు! ఏది ఏమి జరిగినా కుడా, నేను నిన్ను మాత్రమె నమ్ముతాను. సమయము అయిపొయింది, నేను వెళ్లిపోవాలి. (వేదికనుండి బయటకు వస్తుంది).

కేమేలియా : అవును దేవుడా, దయచేసి తనకు సహాయము చేయుము.

ప్రకటించువాడు : కొంచెము సమయము అయిపోయిన తరువాత...

కేమ్లాట్ సన్నివేశములోనికి వస్తుంది : వావ్... ఆ యుద్ధము చాలా బాగున్నింది!

కేమేలియా : నువ్వు యుద్ధానికి వెళ్ళావా? దేవుడు నిన్ను ఈ యుద్ధమునుండి బయట ఉంచాడని అనుకుంటున్నాను.

కేమ్లాట్ : అవును నన్ను కూడా. ఎవరూ నా దగ్గరకు రాలేనంతగా నేను వాసన పట్టియున్నాను, అందుచేత నేను ఎవరికీ హాని కలుగజేయలేదు!

కేమేలియా : (ముసి ముసి నవ్వులు నవ్వింది, కాని నవ్వు ఆపుకోవడానికి ప్రయత్నించింది) నన్ను క్షమించు. అదేవి అంత హాస్యాస్పదం కాదు గాని నీ కొరకు అది బాగుగా పనిచేయడం గొప్ప విషయము!

కేమ్లాట్ : నాకు దగ్గరగా వచ్చి ఎవరూ పోరాటం చేయలేకపోయారు, ప్రజలను రక్షించడానికి బదులుగా మేము కేవలము అలా తిరిగి వచ్చాము. ఒకడైతే కళ్ళు తిరిగి పడిపోయాడు. ఇంకొకడు తన బొటన వ్రేలును తానె పొడుచుకున్నాడు, ఆ కాలి వ్రేలుకు కుట్లు పడ్డాయి.

కేమేలియా : ఆహ్, చాలా విచారకరం. అంత దారుణంగా నా కాలును నేను పొడుచుకోవడం ఊహించుకోలేకపోవుచున్నాను. నువ్వు ధరించినది ఏమిటి?

కేమ్లాట్ : ప్రజలను రక్షించినందుకు వారు నాకు మెడల్ ను ప్రసాదించారు. ఏది ఏమైనా, యుద్ధము ముగిసిపోయింది అదే నాకు చాలా సంతోషం. ఆహారము బాగున్నింది, గాని నేను ఇంటి నుండి వచ్చే ఆహారమును వదులుకున్నాను. దీనికి సంబంధించి మాట్లాడుతూ, నాకు ఆకలి వేస్తోంది.

## ముఖ్య పాఠం 2

దేవుని కొరకు ధైర్యమును నేర్చుకునే స్థలమైన ఈ విబిఎస్ కార్యక్రమానికి అందరికి వందనాలు. ఏది ఏమైనా పోయినసారి మాత్రము మనము దేవునికి విధేయత చూపడమును నేర్చుకొనియున్నాము. నువ్వు అలా నీ నేల మీద నిలువబడియున్నప్పుడు ఎటువంటి పరిణామాలు జరుగుతాయో ఈ రోజు మనము నేర్చుకొనబోవుచున్నాము. రాజైన నేబుకద్నేజరు ఒక పెద్ద బంగారు విగ్రహాన్ని తయారు చేశాడు మరియు ఆ విగ్రహానికి శిరస్సా నమస్కరించి మొక్కి ఆరాధించాలని తన అధికారులకు తెలియజెప్పాడు. దేవుడు తనను మాత్రమే ఆరాధించి, తనను మాత్రమె సేవించాలని చెప్పాడు. మరలా, మన స్నేహితులైన శద్రక్, మేషాక్, మరియు అబెద్నెగో (రాజు వారి పేర్లను మార్చాడు – హనన్యా, మిశాయేలు, మరియు అజర్య) అనువారు నిలువబడి దేవునికి అవిధేయత చూపడం తిరస్కరించారు. “ధైర్యము దేవునిని విశ్వసించునట్లు చేస్తుంది!” అని ప్రతియొక్కరూ చెప్పండి.

వారు ఒకవేళ ఆ విగ్రహానికి నమస్కరించి ఆరాధించకపోయినట్లయితే మల మల మండే అగ్ని గుండములోనికి పడవేస్తాం అని బెదిరించడం జరిగింది రాజు వారికి మరొక అవకాశమును ఇచ్చాడు. వారు ఇలా అన్నారు, "మా దేవుడు మమ్ములను రక్షించడానికి సమర్థుడే. ఒకవేళ ఆయన మమ్ములను రక్షించకపోయినా, మేము ఆ విగ్రహాన్ని ఆరాధించం" అని అన్నారు. మన దేవుడు గొప్ప దేవుడు, ఈ విశ్వములోనే చాలా శక్తివంతమైనవాడు, మరియు మనము ఆయనకు విధేయత చూపవలసిన అవసరత ఉన్నది. మనము ఈ భూమి మీద ఆయన కొరకు చేసే ప్రతి విషయముకొరకు నిత్యత్వాన్ని అనుగ్రహించుటకొరకు పరలోకములో మనకు బహుమానము ఇస్తానని దేవుడు వాగ్దానము చేశాడు. మనము భయపడవలసిన ఏకైక వ్యక్తి దేవుడు ఒక్కడే, అయితే ఆయన మనలను ఎంతగానో ప్రేమిస్తున్నాడు, మనలను దేనినుండి తప్పించుటకైనా సమర్థుడు, మరణమునుండి తప్పించుటకైనా సమర్థుడు! శద్రక్, మేషాక్, మరియు అబెద్నెగోలు తమ్మును దేవునికి ఇష్టము వచ్చినట్లు ఈ భూమి మీదనైనా, పరలోకములోనైనా రక్షించుటకు దేవునికే తమ్మును తాము సమర్పించుకొని, ఆయనను నమ్మియుండిరి. "ధైర్యము దేవునిని విశ్వసించునట్లు చేస్తుంది!" అని ప్రతియొక్కరూ చెప్పండి.

రాజైన నేబుకద్నెజరు ఎంతగానో కోపగించుకొని, ఆ అగ్ని గుండములోనికి శద్రక్, మేషాక్, మరియు అబెద్నెగోలను పడవేయుటకు ఆ అగ్ని గుండమును 7 రెట్లు ఎక్కువగా మండే విధంగా చేశాడు! ఆ అగ్ని గుండములోనికి వారిని పడవేయుటకు ముందుగా దేవుడు వారిని రక్షిస్తాడని మనము ఆలోచించియుంటాం. కొన్నిమార్లు మనము మన జీవితాలలో ఎదుర్కొనే కష్టాలు అనగా స్కూలు దగ్గర, చదువులలో కష్టాలు, తల్లిదండ్రులు అనారోగ్య పరిస్థితులలో, లేక ఇంకొక పట్టణానికి వెళ్తున్నప్పుడు దేవుడు మన కష్టాలను తీసివేస్తాడని అనుకుంటూ ఉంటాం. కొన్నిమార్లు ఆయన మన కష్టాలను తీసివేస్తాడు, కొన్నిమార్లు వాటిని తీసివేయాలని ఆయనను మనము అడుక్కోవాలి. ఈ కథలో ఆయన వారిని అగ్ని గుండములోనుండి బయటకు తీసుకురాలేదు గాని వారు ఆయనయందు నమ్మికయుంచియుండిరి. ఏమి జరిగిందో మనము ఇప్పుడు చూద్దాం! "ధైర్యము దేవునిని విశ్వసించునట్లు చేస్తుంది!" అని ప్రతియొక్కరూ చెప్పండి.

నేబుకద్నెజరు ఆశ్చర్యానికి గురైనప్పుడు, ఆయన ఆ అగ్ని గుండములో నాలుగవ మనిషి వారి ముగ్గురి జతలో ఉండడం చూశాడు, ఆయన "దేవుని కుమారునివలె" ఉన్నట్లుగా ఉన్నాడు. ధగ ధగ మండే ఆ అగ్ని గుండములో దేవుడు వారితో ఉండెను! మీరు కూడా భయంకరమైన కష్టాల కొలిమి ద్వారా ప్రయాణము చేస్తున్నప్పుడు, వాటి మధ్యలోనే దేవుడు మీకు తోడుగా ఉంటాడు. ఆయన మనలను ఎన్నడు ఎడబాయడని, త్రోసివేయడని దేవుడు మనతో వాగ్దానము చేసియున్నాడు. వాస్తవానికి, మంచి సమయాలన్నికంటెను చాలా భయంకరమైన కష్టాలలో మనకు చాలా దగ్గరగాను, ఎక్కువ సహాయకుడిగాను ఉంటాడు, మరియు మన జీవితాలలో ఆయన శక్తిని కనుపరుచుటకు ఆయన వాటినన్నిటిని ఉపయోగించుకుంటాడు. చూడండి, దేవుడు మనలను ఎంతగా ప్రేమిస్తున్నాడో గమనించండి! "ధైర్యము దేవునిని విశ్వసించునట్లు చేస్తుంది!" అని ప్రతియొక్కరూ చెప్పండి.

శద్రక్, మేషాక్, మరియు అబెద్నెగోలు ఎటువంటి హాని జరగకుండగ అగ్నిగుండములోనుండి వారు బయటకు నడిచి వచ్చారు, వారి మీద కాలిపోయిన వాసన కూడా రాలేదు. దేవుని సహాయముతో మీరు కూడా ఎటువంటి చేదు, కోపం, భయం, లేక ద్వేషము అనేవి లేకుండా ఎటువంటి భయంకర పరిస్థితిలోనుండైనా దేవుని ప్రేమ, సంతోషము, సమాధానము మరియు క్షమాపణ అనేవాటితో బయటకు రావచ్చును. మన దేవుడు మహోన్నతుడైన దేవుడని రాజైన నేబుకద్నెజరు గుర్తించాడు. ఒకానొక రోజున యేసు క్రీస్తు తిరిగి

రాసైయున్నాడు, మరియు ప్రపంచమంతా యేసు క్రీస్తు ముందు మోకాళ్లు ఊని, సర్వ విశ్వమంతటికి ఆయనే రాజని తెలుసుకుంటారు, ఒప్పుకుంటారు.

మన పాపాలు, మనము చేసే ప్రతి తప్పిదము దేవుని నుండి మనలను దూరము చేస్తుంది. సిలువలో యేసు ప్రభువు మన కొరకు మరణించుట ద్వారా ఆయన మన పాపముల కొరకు క్రయధనమును చెల్లించాడు, ఆ తరువాత ఆయన సజీవుడై తిరిగి వచ్చాడు. యేసునందు నమ్మికయుంచిన వారందరూ శాశ్వతముగా రక్షించబడుదురు, అయితే నమ్మికయుంచనివారు రక్షించబడరు. ఈ రోజున నీ నమ్మకాన్ని యేసులో ఉంచుతావా, మీ పాపములనుండి రక్షించమని ఆయనను అడుగుతావా మరియు మీ జీవితానికి ఎల్లప్పుడూ ఆయనే ప్రభువుగా ఎంచుకుంటావా? ప్రార్థన : "ప్రభువైన యేసు, నువ్వు ఈ విశ్వమంతటికి రాజువని నాకు తెలుసు. యేసు, నా పాపములనుబట్టి నన్ను క్షమించి, నా జీవితానికి ప్రభువుగా ఉంటావా? నువ్వు నన్ను రక్షిస్తావని నేను నీలో విశ్వసిస్తున్నాను. యేసు నామములో అడుగుతున్నాను నా తండ్రి, ఆమెన్."

సామ్రాజ్యములో హస్తకళలు

## కేంద్రములు చుట్టూ తిరుగుట

సామ్రాజ్యములో హస్తకళాకృతులు 2

### *అగ్ని గుండము*

***కావలిసిన పదార్థములు***

* కాగితపు అగ్ని గుండము
* కాగితపు మంటల ఆకృతులు
* రంగులు
* అంటు (గ్లు)




***సూచనలు***

* అగ్ని గుండమును మరియు మంటల ఆకృతులను కత్తిరించండి. మంటల ఆకృతులతో అగ్ని గుండము యొక్క కేంద్ర భాగానికి రంగులు వేయండి మరియు ప్రజలకు కూడా రంగులు వేయండి (ప్రజలకు ఎటువంటి హాని కలిగియుండదని జ్ఞాపకముంచుకొనండి).
* ధగ ధగ మండే మంటల్లాగా కనిపించడానికి మంటల ఆకృతులకు నారింజ, పసుపు, ఎరుపు రంగులను కొట్టండి.
* మంటల ముక్కల కొన భాగాలను మడిచి, అగ్ని గుండమునకు వాటిని అంటించండి, తద్వారా అవి తెరచిన తలుపులా ఉంటాయి.


## రాజభవనములో తరగతి 2










| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యే | సు | గుం | ష్టి | కు | డిం | స్మ | గుం | న | డిం | లో |
| న | మ | న | ము | క | మ్మ | న | ష | ర | క్ష | త్ |
| పొ | ధ | ర్య | య | ఢ్ | పు | రా | ము | ద్ర | య | అ |
| అ | ధై | అ | ద్ | లు | స | పు | ర | ధే | కు | క్ష |
| ధ్ | గ | ధ | బే | మ | ము | త | రు | షా | బే | ణ |
| ఝ | త్ | సు | ర్ణిం | ద్రు | య | అ | మే | ల్గా | న | పు |
| ఘ | యే | చు | న | ధే | గో | గ | లో | క | నం | ధై |
| డు | ధే | ద్ | వి | త్ | న | థ | ణ | క్ష | ర | రా |
| క | వు | అ | గ్ని | గుం | డం | న | లు | గ | క | ము |
| అ | డిం | దే | య | అ | ణ | గుం | పొ | ర | ము | శ్చ |
| పు | న | రు | త | యి | ని | డిం | ము | క్ష | ణ | ధై |



### ఇంటి పని 2

ఈ రోజున దేవుడు మీతో ఉన్నట్లుగా మీకు ఎప్పుడైనా అనిపించినా లేక ఆలోచించినా ఆ విషయాలన్ని జ్ఞాపకాలుగా వ్రాసుకోండి మరియు వాటిని గూర్చి మీ ఉపాధ్యాయులతో రేపటి రోజున పంచుకొనండి.

### ప్రశ్నోత్తరాలు 2

1. **రాజు చేసిన విగ్రహాన్ని ఆరాధించకపోయినట్లయితే ఎటువంటి శిక్షను విధించేవారు?**

   ఆ శిక్ష ఏమనగా ధగ ధగమంటూ మండుచున్న అగ్ని గుండములో పడవేయడము.

2. **దేవుడు క్రైస్తవులను వారి సమస్యలనుండి రక్షించకపోయినట్లయితే, అప్పుడు దేవుడు ఏమని నిరూపించబడుతాడు?**

ఈ ప్రశ్నకు కొన్ని జవాబులు : విశ్వాస పరీక్ష, రక్షించడానికి ఆయన శక్తిని చూపించుట, మనకు వచ్చే కష్టాల ద్వారా ఆయనను అనుభవించుటకు మనకు అనుమతినివ్వడం, మన విశ్వాసమును గూర్చి ఇతరులకు సాక్ష్యులుగా ఉండుట.

3. **ఎటువంటి సమస్యలు మిమ్మలను దేవుడు వదిలిపెట్టె విధముగా చేస్తాయి?**

హెబ్రీ.13:5 – “నేను నిన్ను విడువను, ఎదబాయను.”

పాపము మనలను దేవుని నుండి దూరము చేస్తుంది, అయితే యేసు ద్వారా మరలా మనము ఆయనతో సమాధానపడవచ్చును. అన్నివేళల మనము ఆయనను అనుభవించాలంటే, మనము ఎటువంటి సమస్యల మధ్యనున్నప్పటికిని, మనము యేసు మన రక్షకుడని అంగీకరించాలి.

4. **అగ్ని గుండములో ఎవరెవరు ఉన్నారు?**

శద్రక్, మేషాక్, అబెద్నెగో, మరియు దేవుడు = 4. వారు సింహాలుగా లేరు.

5. **మీరు ఎలా రక్షించబడుతారు?**

మీరు ఇలా ప్రార్థన చేయవచ్చును : “ప్రభువైన యేసు, నువ్వు విశ్వమంతటికి రాజువని నాకు తెలుసు. యేసూ, నా పాపములనుబట్టి నన్ను క్షమించి, నా జీవితానికి ప్రభువుగా ఉంటావా? నేను ఎల్లప్పుడూ నిలోనే నమ్మికయుంచియున్నాను. యేసు నామములో అడుగుచున్నాను నా తండ్రి, ఆమెన్.”

దానియేలుతో నాటిక

## దానియేలుతో నాటిక 2

ఉపాధ్యాయులు : దానియేలు గారు మీకు స్వాగతం సుస్వాగతం!

దానియేలు : మీకు కూడా వందనాలు. మరొకసారి మీ వద్దకు రావడం నాకు చాలా సంతోషంగా ఉన్నది, మరియు నా స్నేహితులైన శద్రక్, మేషాక్, అబెద్నెగోలతో ఉండే ఆసక్తికరమైన కథను మరియు మన గొప్ప దేవునిని గూర్చి మాట్లాడుట నాకు ఎంతో సంతోషంగా ఉన్నది. ఆ రోజున వారు ఎంతో ఆసక్తితో వచ్చి చేతులు కలిపినట్లుగా నాకు బాగుగా గుర్తు ఉన్నది. రాజైన నేబుకద్నెజరు చాలా పెద్ద విగ్రహమును నిర్మించాడు, ప్రతిష్టాత్మక ఆచరణములో భాగముగా అందరు దానిని ఆరాధించాలని ఆ రాజు ప్రభుత్వ అధికారులను శాసించాడు. ఆ విగ్రహము దేవుడు కాదని, అది మాట్లాడలేదు, చూడలేదు, ఏమీ చేయలేదని అక్కడున్న ప్రజలు గుర్తించినట్లయితే ఎంత బాగుండేది. అయితే చరిత్రలో ప్రజలందరూ అనేకమార్లు చిన్న చిన్న వస్తువులను విగ్రహాలను పూజించుకుంటూ వచ్చారు. నా స్నేహితులు ఆ విగ్రహాన్ని ఆరాధించడం తిరస్కరించారు. వారు పట్టబడకూడదని తలంచారు గాని వేరే వ్యక్తులు ఆ రాజుకు వీరిని గూర్చి సమాచారము ఇచ్చారు. మా చుట్టూ ఉండే ప్రజలందరిలో మేము చాలా విభిన్నముగా ఉండేవారము, మరియు అందుచేతనే ఆ ప్రజలందరూ మమ్ములను ఇష్టపడేవారు కాదు మరియు కొన్నిమార్లు మమ్మల్ని ఏ విధంగానైనా అణగద్రొక్కాలని చూసేవారు. మీ చుట్టూ ఉన్న ప్రజలు మీరు చేసేవాటితో ఏకీభవించరు, అయినా మీరు చింతించనక్కరలేదు. ఎవరి అభిప్రాయము గొప్పదో మీరు కొన్నిమార్లు

నిర్ణయించుకోవలసిన అవసరము ఉంటుంది. ముఖ్యంగా ఒక బిడ్డగా ఉన్నప్పుడు లేక ఒక యౌవ్వన బిడ్డగా ఉన్నప్పుడు ఎవరి అభిప్రాయము యోగ్యమైనదో నిర్ణయము తీసుకోవలసిన అవసరము ఉంటుంది. మీతో ఎవరు సమయము గడపాలో వివేకముగా జ్ఞానముగా ఎన్నుకోండి. నా స్నేహితులైన శద్రక్, మేషాక్, అబెద్నెగోలనుబట్టి నేను దేవునికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. మేము ఎల్లప్పుడూ దేవునిని అనుసరించడానికి ఒకరినొకరము ప్రోత్సహించుకుంటూ ఉంటాము, మరియు వారి ధైర్యమునుబట్టి నేను చాలా ఎక్కువగా మెప్పించబడ్డాను. కొన్నిమార్లు వారికి నేను ఇచ్చే ప్రోత్సాహము కావాలి, మరికొన్నిమార్లు నాకు వారిచ్చే ప్రోత్సాహము కావాలి. అటువంటి స్నేహితులను ఎంచుకోండి. వాళ్ళు పట్టుబడ్డారు మరియు వాళ్ళు అగ్ని గుండములోనికి వేయబడతారు! ఏమి జరిగిన పరవాలేదని వారు దేవునియందు నమ్మికయుంచి రాజు అజ్ఞను తిరస్కరించినప్పుడు రాజు కోపముతో రగిలిపోయి అగ్ని గుండమును మరింత వేడి చేయించెను. నా స్నేహితులను ఆ అగ్ని గుండములోనికి పడవేసిన వారె ఆ వేడికి చనిపోయిరి.

అయితే నా స్నేహితులు జీవించారు! వారు నాటూ ఆ కథను చెప్పుచుండగా నేను ఆశ్చర్యపోయాను ఎందుకంటే వారు ఎప్పటిలాగానే ఉన్నారు. వారి దగ్గర పొగవాసన లేదు లేక వాళ్ళ వెంత్రుకలు లేక వాళ్ళ వస్త్రాలు కాల్చబడలేదు. ఇది రాజును కూడా ఆశ్చర్యపరచింది. రాజు మన దేవుణ్ణి స్తుతించాడు మరియు అన్నిటి మీద మన దేవుడు సర్వాధికారం కలిగియున్నాడని గ్రహించాడు. అగ్నిగుండములో నాల్గవ వ్యక్తిని చూడడం అన్నిటికన్నా విశేషమైన సంగతిగా ఉండెను. ఆయన "దేవుని కుమారుడులాగా ఉన్నాడు" అని రాజు చెప్పాడు. ఆ వ్యక్తి దేవదూత లేక వేరే ఎవరన్న విషయం నాకు తెలియదు గాని దేవుడు వారితో ఉండెనని మాత్రం చెప్పగలను. ఆ వృత్తాంతం ఎలా ఉన్నదని చూడుటకు నేను అక్కడ ఉన్నుంటే బాగుండు అనిపించింది.

ఒకరోజు నేను దేవుణ్ణి పరలోకంలో చూస్తాను. ఏదిఏమైనా దేవునియందు నమ్మికయుంచిన ఇటువంటి ధైర్యవంతులైన స్నేహితులను కలిగియుండడం నాకు చాలా సంతోషం. నా స్నేహితులు దేవునికొరకు ప్రతిష్టాత్మకంగా జివిచడం చూసి రాజు మరియు ఇతరులందరూ ఎప్పుడూ ప్రభావితం చెందేవారు. వాళ్ళు ఏదో కోల్పోయినట్లు వాళ్ళు అనుకునేవారు. ఎవరికి తెలుసు? ఇందువలన కొంతమందైన వారు చేయుచున్న ఆ పూజలను ఆపి దేవునిపైపు తిరుగుదురేమో.


ఉపాధ్యాయాలు : దేవుడు వాళ్ళని అగ్ని గుండంనుండి రక్షించకపోయిన వాళ్ళకి పర్వాలేదా?

దానియేలు : అవును, నా స్నేహితులు దేవునియందు అటువంటి ప్రతిష్టతను కలిగియున్నారు. మనందరమూ దేవునితో ఒకానొక దినం ఉంటామని మనకు తెలుసుగదా. వారిని కోల్పయియుంటే నేను వారిని చాలా పోగొట్టుకునేవాడిని, అయితే త్వరలో వారిని కలుసుకొనుటకు ఎదురుచూసేవాడిని. అయితే దేవుడు వారిని రక్షించాలని నిర్ణయించుకున్నాడు మరియు మన దేవునికి విరోధంగా ఎవరు ఏమి మాట్లాడకూడదని రాజు రాజ్యంలోని అందరికి అజ్ఞాపించాడు. మన దేవుడు గొప్పవాడు మరియు సమస్త ప్రజల ద్వారా ఆయన స్తుతులుపొందుకుంటాడు.

ఉపాధ్యాయులు : ఈ రోజు మా మధ్యలోకి వచ్చినందుకు మీకు వందనాలు.

## చర్య 2

### *నేను నమ్ముతాను*



పిల్లలను వృత్తాకారములో కూర్చోపెట్టండి. "ప్రతి నూతన దినమును చూసినప్పుడు నేను దేవుణ్ణి నమ్ముతాను" అని ఒక వ్యక్తి చెప్పాలి. వారి ప్రక్కనున్న వారు "ప్రతి నూతన దినమును చూసినప్పుడు మరియు మా నాన్న

నన్ను చూసి నవ్వినప్పుడు నేను దేవుణ్ణి నమ్ముతాను" అని చెప్పాలి. ఇలా ప్రతి ఒక్కరు ఈ వాక్యమును చెప్తూ దానికి మరియొక విషయాన్ని చేర్చుతూ కొనసాగించాలి. ఈ ఆట గురి ఏమిటంటే ఇంతకుముందు చెప్పినవన్ని గుర్తుంచుకోవాలి.

ఇంకా సమయముంటే విరుద్ధంగా చెప్పించండి. "నేను నూతన దినమును చూడకపోయిన, మా నాన్న నన్ను చూసి నవ్వకపోయిన నేను దేవునియందు నమ్మికయుంచుతాను."

## రాజు విందు భోజనం 2

### *అగ్ని పండ్లు*





***కావలసిన పదార్థాలు :***

- ద్రాక్షపండ్లు
- పసుపు లేక నారింజ రంగు పండ్లు లేక కూరగాయలు (మామిడి పండు, పైన్యాపల్ మరియు / లేక క్యారెట్)
- కురుకురెలు (లేక కట్టెలను తలపించులాగా కరకరలాడే ఏదైనా తినుబండారాలు పెట్టవచ్చు)
- చాకు
- గిన్నె

***సూచనలు :***

1. అగ్ని నాలుకలులాగా పసుపు రంగు పండును కత్తిరించండి.
2. రాళ్ళను తలపించులాగ గిన్నెలో ద్రాక్షపండ్లు పెట్టండి.
3. కట్టెల మాదిరిగా కురుకురెలు లేక మీరు ఎంచుకున్న తినుబండారాలను పెట్టండి.

***సిద్ధమైపోయింది! అగ్ని మనలను కాల్చకుండా మనం ఆ అగ్నిని తినవచ్చు!***

***అగ్నిగుండంలో వారితో దేవుడు ఉన్నట్లుగానే, మన కష్ట సమయాలలో ఆయన మనకు తోడుగా ఉన్నాడని మనము మర్చిపోకూడదు!***


## తోటల ఆటలు 2

**ఒంటె నాట్యం**



మ్యూజిక్ వేసి పిల్లలను ఒంటెలులాగా నాట్యమాడమని చెప్పండి. ఒంటె నాట్యమాడే వీడియో వాళ్ళకి చూపించవచ్చు. మ్యూజిక్ చలించినప్పుడు పిల్లలందరూ కదలకుండా నిల్చుకోవాలి. ఎవరైనా కదిలితే వాళ్ళు ఆటలోనుండి అవుట్ అవుతారు. మరల మ్యూజిక్ పెట్టండి ఇలా 1 విజేత ఉన్నంత వరకు ఆటను కొనసాగించండి.

**తాడు లాగే ఆట**



ఈ ఆటకొరకు పిల్లల చేతికి గాయం కాకుండా ఉండే ఒక గట్టి తాడు మీకు అవసరం. హాజరైన పిల్లలను జట్లుగా ఏర్పరచండి (5 లేక 6 జట్లు). నేలమీద గీయబడిన గీతను దాటి ఎవరివైపు తాడు మధ్యభాగము వస్తుందని ఇరువైపుల నుండి రెండు జట్లవారు తాడును లాగాలి. ఏదైనా ఒక జట్టువారు గెలిసేంతవరకు ఆటను కొనసాగించండి.

## ఆసక్తి పుట్టించు సైగ / చప్పట్లు 3

"ధైర్యము సత్యాన్ని బోధించునట్లు చేస్తుంది"

1. మీ చేతులను మైకులాగున మీ నోటిమీద పెట్టుకొండి.
2. "ఏఏఏఏయ్ ఓఓయ్" అని చెప్పుతూ మీ తలను పెద్ద వృత్తాకారములో తిప్పండి.
3. "మా మాటలు మీకు వినబడుచున్నద?" అని అడుగుతూ మీ చేతులను పైకి కిందికి ఆడించండి.

## కంఠత వాక్యం 3

1 కొరింతీ పత్రిక 13:6 "ఈ ప్రేమ దుర్నీతి విషయంలో సంతోషించదు, సత్యం విషయంలో సంతోషిస్తుంది."

## నాటిక 3 : ఒంటి నాట్యం

కేమిలియా : కేమ్లాట్!! కాపాడు కేమ్లాట్!!

కేమ్లాట్ త్వరగా సీన్లోకి ప్రవేశిస్తాడు : ఏమైంది!? ఏమైంది!? ఏదైనా పురుగుందా? సముద్రములోనుండి ఏదైనా పెద్ద రాక్షసి బయటకువచ్చిందా? మంటలు ఎక్కడ? నేను దానిని ఆర్పివేస్తాను! (మంటలు ఆర్పడానికి సిద్ధపడ్డాడు)

కేమిలియా : లేదు లేదు. నా నాట్య బూట్లు వేసుకోవాలి. (ఆడవాళ్లు వేసుకునే బూట్లను ఎత్తిపట్టుకుంటుంది)

కేమ్లాట్ : నేనెందుకు నీ బూట్లు వేసుకోవాలి?

కేమిలియా : కాదు కాదు, నువ్వు కాదు. నేను వేసుకోవాలి! నేను ప్రదర్శించే సమయం దగ్గరపడింది.

కేమ్లాట్ : ప్రదర్శించడమా? నీవు కసరత్తు చేసేదానివని లేక ఒపేరా గాయకురాలు అని ముందే చెప్పున్నావు కదా?

కేమిలియా : వాస్తవానికి నేను ఒంటెల నృత్య పోటీలలో పాల్గొనుచున్నాను! నాకు చాలా ఉత్సాహంగ ఉంది. స్టేజిమీద నా కాలును చూపించడమే అసలైన సమస్య.

కేమ్లాట్ : ఉండు, నేను ఒకసారి ప్రయత్నిస్తాను. (పైకి కిందికి కొన్ని సార్లు ఎగురుతాడు, ఎగురుతూన్నప్పుడు దేనినో తట్టుకొని క్రింద పడతాడు) ఆహ్!! *పడిన శబ్దం*

కేమిలియా : చూసావా? ఇది చాలా కష్టం! అయితే నేను నృత్యం బాగా చేస్తాను కాబట్టి నేను దీనిని సులువుగా చేయగలను. నేను చాలా ప్రతిభావంతురాలను గనుక ఎటువంటి తర్ఫీదు లేకుండానే నేను దీనిని చేయగలను. ఈ పోటిలలో ఇంతవరకు నేను స్వయంగా వచ్చాను.

కేమ్లాట్ : నిన్ను నీవు పొగడకోవడం అంత మంచిది కాదు.

కేమిలియా : కానీ ఇది వాస్తవం!

కేమ్లాట్ : అసలు వాస్తవం ఏమిటంటే, దేవుడు నీకు ప్రతిభను తలాంతులను ఇచ్చాడు, వేరే పోటిలలో నీవు మంచిగా చేయుటకు మీ యజమాని నీకు సహాయం చేసాడు.

కేమిలియా : నీవు చూస్తుండు. నేను ఎంత సులువుగా ఈ పోటీలను గెలుస్తానో చూడు.

కేమ్లాట్ : నేను కొన్ని టిష్యూ పేపర్లను మరియు కొన్ని బ్యాండేజ్లను తీసుకొనివస్తాను!

కేమిలియా కోపముతో వెళ్లిపోతుంది.

ప్రకటన చేయువాడు: పోటిల తర్వాత....

కేమ్లాట్ గురకలుపెట్టి నిద్రిస్తున్నాడు.

కేమిలియా బిగ్గరగా ఏడుస్తూ లోనికి వచ్చింది.

కేమ్లాట్ : ఏమైంది? (కేమిలియా కు రుమాలు ఇస్తాడు)

కేమిలియా : (టిష్యూ పేపర్తో తన ముక్కు తుడుచుకుంటుంది. గట్టిగ కేకలు వేస్తూ ఏడుస్తుంది...) నేను గెలవలేదు! న్యాయ నిర్ణేతలు పక్షపాతం చూపారు. నేను గెలవాల్సింది! వేరొక ఒంటె రెండుసార్లు తొట్రిల్లింది! నేను చాలా పరిక్వతగా చేశాను! అయితే, ఒక్కసారి మాత్రమే తొట్రిల్లాను... కాదు 3 సార్లు. 4. (అహ్) 7. కానీ నేనే గెలవాల్సింది!

కేమ్లాట్ : నువ్వు 7 సార్లు తొట్రిల్లికూడా గెలవాలని కోరుకుంటున్నావా? అయితే నేను 100 సార్లు తొట్రిల్లి గెలిచేవాడిని!

కేమిలియా : హేయ్! నేను--- కాదు కాదు, ఇది చాలా బిన్నమైంది ఎందుకంటే --- ఓఒహ్. నువ్వే సరి. న్యాయ నిర్ణేతలు న్యాయము చేసారు. నేనే భయంకరంగా చేసి ఓడిపోయాను! (మరల గట్టిగ వెక్కివెక్కి ఏడుస్తుంది)

కేమ్లాట్ : నువ్వలా ఏడ్చేది నీ గర్వము మరియు నీపైన నువ్వే జాలిచూపించుకున్నట్లుంటుంది కేమిలియా. ఇక్కడ మరియొకసారి వాస్తవాన్ని గూర్చి ఆలోచించుకోవాలి.

కేమిలియా : (ముక్కు తుడుచుకొని) నువ్వు ఏమి చెప్తున్నావు?

కేమ్లాట్ : నా వెనక ఈ మాటలను చెప్పు. నేను యేసుకు సంబంధించిన దానను, ఇదే వాస్తవం. నా సామర్థ్యాలు దేవునియొద్దనుండే వస్తాయి. వాటిని దేవుడే నాకిచ్చాడు మరియు అంటే సులువుగా వాటిని ఆయన వెనుకకు తీసుకోగలడు.... అయితే ఇవేవి నా విలువను మార్చవు లేక నా యెడల ఆయనకున్న ప్రేమను తగ్గించదు. జరిగిన వాటిని గూర్చి నేను నిష్ఠూరంగా ఉండను కానీ వాటిని నుండి గుణపాఠం నేర్చుకుంటాను మరియు మరియొక్కసారి మంచిగా చేయుటకు దేవుని సహాయాన్ని కోరుకుంటాను.

(కేమ్లాట్ వెంట కేమిలియా ఈ మాటలను చెబుతుంది)

కేమ్లాట్ : ఇప్పుడు మంచిగా అనిపిస్తుందా?

కేమిలియా : కొంతవరకు మేలుగా ఉంది.

కేమ్లాట్ : మంచిది, ఎందుకంటే నేను నిద్రలో ఉంటిని... అయితే ఇప్పుడు నాకు ఆకలివేస్తుంది!

## ముఖ్య పాఠం 3

ఈ విబిఎస్ కార్యక్రమముకు మరియొకసారి మీ అందరిని ఆహ్వానిస్తున్నాను! ధైర్యము దేవుని ప్రథమ స్థానములో నిల్పుతుంది మరియు దేవునిలో నమ్మకమును కలిగిస్తుంది. "ధైర్యము సత్యాన్ని బోధించునట్లు చేస్తుంది!" అని అందరు చెప్పండి.

రాజైన నెబుకద్నెజరు ఒక మిగుల ఎత్తుగల చెట్టును గూర్చి కలగనేను. దాని ఆకారము భూతలమంత విశాలముగాను ఉండెను. ఆ చెట్టు నరికివేయబడునని మరియు నెబుకద్నెజరు గడ్డి తింటాడని అంతమాత్రమే కాకుండ అతని వెంట్రుకలు గోళ్లు పెరుగుతాయని ఒక దూత

వచ్చి చెప్పెను. ఆ కలను వివరించుటకు మన ప్రియ స్నేహితుడైన దానియేలును రాజు పిలిపించాడు ఎందుకంటే దానియేలుకు తోడుగా దేవుడున్నాడని అందరికి తెలిసియుండెను. దేవుడు ఆ కలయొక్క భావమును దానియేలుకు తెలియపరచెను. ఆ రాజు పిచ్చివాడిగా మారి పశువును పోలి జీవిస్తాడు అనేది ఆ కలయొక్క భావము. ప్రపంచములోనే అత్యంత శక్తివంతుడైన రాజు ఎదుట నిలుచుని, అతని ఒక చెడు వార్తను తెలపడం ఎంత భయంకరంగా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. మీరు ఆ పరిస్థితులలో ఏమి చేసేవారు? రాజునూ మెప్పించే అబద్ధమును చెప్తారా లేక సత్యమునే చెప్తారా? "ధైర్యము సత్యాన్ని బోధించునట్లు చేస్తుంది!" అని అందరు చెప్పండి.

దానియేలు రాజు ఎదుట సత్యమైన చెడు వార్తను చెప్పాడు. అంతమాత్రమే కాకుండా రాజు మారుమనస్సు పొందాలని గౌరవనియంగ చెప్పాడు. యేసు కూడా కృప సత్యములతో వచ్చాడు. మన పాపములను ఆయన భరించునంతగా ప్రజలను ఆయన ప్రేమించెను మరియు ఎటువంటి పాపము చేసిన పర్వాలేదులె అని ఎన్నడు చెప్పలేదు. అంతేకాదు మన పాపములకు పరిహారంగా యేసు సిలువలో మరణించెను. మనము ఆయనయందు విస్వసించి, మారుమనస్సునొంది, మన కృత్యములనుండి మార్పు చెందాలని ఆయన కోరుకొనుచున్నాడు. అదేవిధంగా, ఇతరులతో మనం మాట్లాడుచున్నప్పుడు ప్రేమతో కూడిన సత్యమైన విషయాలనే మాట్లాడాలి. "ధైర్యము సత్యాన్ని బోధించునట్లు చేస్తుంది!" అని అందరు చెప్పండి.

ఒక సంవత్సరం గడచినా తరువాత, రాజు తన రాజభవనం చూసి దానిని తనకొరకు తానే తన స్వంత శక్తితో నిర్మించుకున్నాడని అనుకున్నాడు. పాఠశాలలో మంచి అంకాలు వచ్చినప్పుడు, ప్రజలు మనలను పొగిడినప్పుడు, పెద్ద ఇంట్లో నివసిస్తున్నప్పుడు, పోటీలు గెలిచినప్పుడు లేక ఏదైనా సాధించినప్పుడు గర్వము అనే ఉచ్చులో చిక్కుకోవడం చాలా సులభము. మనము సాధించామని గర్వము చెబుతుంది కానీ దేవుడు మీ సామర్ధ్యాలను ఇచ్చియున్నాడు అనేది సత్యము. నీవు బలవంతుడని గర్వము చెబుతుంది కానీ దేవుడు మీ జీవితమంతటిని నిర్దేశించుచున్నాడు అనేది సత్యము. గెలుపు నికోరకే అని గర్వము చెబుతుంది కానీ గెలుపు ఇతరులకోరకు మరియు దేవుని మహిమకోరకే అనేది సత్యము. "ధైర్యము సత్యాన్ని బోధించునట్లు చేస్తుంది!" అని అందరు చెప్పండి.

తన గర్వపు ఈ మాటలను ముగించులోపే, రాజు పిచ్చివాడాయేను! అతడు అడవిలో జీవించి ఎద్దువలె గడ్డి తినెను మరియు అతని వెంట్రుకలు గోళ్లు పెరిగెను. చాలా కాలము తర్వాత, దేవుడు చిరకాలము ఆధిపత్యం కలిగియున్నాడని ఆకాశము తట్టు కన్నులెత్తి రాజు సత్యమును చెప్పెను. మన జీవితం మనది కాదని అది మన నియంత్రణలో లేదన్న విషయం మనకు వణుకు పుట్టించవచ్చు. "ధైర్యము సత్యాన్ని బోధించునట్లు చేస్తుంది!" అని అందరు చెప్పండి.

దేవుని శక్తిని మరియు సార్వభౌమ అధికారమును రాజు గ్రహించిన వెంటనే అతని రాజరికము తిరిగి వచ్చెను మరియు అతని రాజ్యము విస్తరించెను గనుక అతడు మరింత శక్తివంతుడైయాడు. దీని తర్వాత రాజు ఒక గొప్ప పనిని చేసాడు. ప్రపంచములోనే అతి శక్తివంతుడైన రాజు మన శక్తిగల దేవుని స్తుతిస్తూ తన శక్తిహీనతను గూర్చి భూలోకంలోనున్న ప్రజలందరికి ఒక ఉత్తరమును వ్రాసాడు! మీ జీవితములో దేవుడు ఏదైనా కార్యము చేస్తే, అది మిమ్మల్ని సిగ్గుపడునట్లు చేసిన సత్యము గూర్చి అందరికి చెప్పండి. దీని ద్వారా దేవుడు మహిమపొందుతాడు మరియు నిత్యత్వములో నీవు తగిన ఫలమును పొందెదవు అంతమాత్రమే కాదు మీ కథ ఇతరులకు సహాయపడవచ్చు. మన జీవితము మనకొరకు జీవించక మన సాక్ష్యముతోనూ యేసు క్రీస్తు రక్తముతోను శత్రువును జయించవచ్చు అని మనము ప్రకటన గ్రంథములో నేర్చుకుంటాము. "ధైర్యము సత్యాన్ని బోధించునట్లు చేస్తుంది!" అని అందరు చెప్పండి.

సామ్రాజ్యములో హస్తకళలు

జ్యంలో హస్త కళాకృతులు 3

## బబులోనీయుల టోపీ



**కావలసిన వస్తువులు**

* కాగితపు నమూనా
* రంగులు * అంటూ
* రింగుల రిబ్బన్, 50 సి.మీ.

**సూచనలు**


* టోపీ నమునాను కత్తిరించి దానికి రంగులు వేయండి.
* ఈ కాగితం మూడు వెవ్వేరు ముక్కలుగా ఉన్నట్లు ఒకదాని మీద మరియొకటి వచ్చునట్లు చుక్కల వెంబడి మడవండి.
* తలకు ఈ టోపిని కట్టుకోనునట్లు రింగుల రిబ్బన్ను రెండువైపుల కట్టండి.
* చమ్కీలతో దానిని అలంకరించండి.


రాజభవనములో తరగతి


రాజభవనంలో తరగతి 3














1 2 3 4 5 6 7 8



## ప్రశ్నోత్తరాలు 3

1. **రాజైన నెబుకద్నెజరు తన కలయొక్క భావము ఏమైయుంటుందని దానియేలుతో ఎందుకు అడిగాడు?**

   దానియేలుకు తోడుగా దేవుడున్నాడని అందరికి తెలిసియుండెను. దానియేలు దేవునియందు నమ్మికయుంచియున్నాడని చూపించుకొనియుండెను.

2. **రాజు కలకు సంతోష భావమును పుట్టించు విధముగా ఇతర సలహాదారులు ఎటువంటి భావమును చెప్పియుండవచ్చు?**

   ఈ ఉదాహరణలను తీసుకోవచ్చు: ఒక చెట్టు నీడనిస్తుంది, ఎండానుండి కొన్ని తొందరలనుండి మనలను రక్షిస్తుంది. గడ్డి తినడం అంటే ఆరోగ్యంగా ఉండుటకు సరియైన ఆహారం తినడం అని అర్థము. గోళ్లు పెరిగేది అంటే ఒత్తిడిలేని జీవితం అని అర్థం. ఈ కలయొక్క చెడు అర్థం వేరేవాళ్ళకు వర్తిస్తుంది.

3. **నిజముగా దేవుని దగ్గరనుండే వచ్చినది మీ దగ్గిర ఏమైనా ఉన్నదా?**

   విద్యార్థులు ఇచ్చే అన్ని సమాధానాలను వినండి, వారి తలంతులను గూర్చి వ్యక్తిత్వం గూర్చి మరియు వారి పరంపరను గూర్చి సలహాలు ఇవ్వగలరు.

4. **ఆకరిలో రాజు ఏ విషయాన్ని గ్రహించాడు?**

   సర్వకాలాల్లోనూ దేవుడే సార్వభౌముడు అని తెలుసుకున్నాడు.

5. **మీ ప్రభుత్వమూ మరియు దేవుని శక్తి అధికారము మధ్య ఏవైనా వ్యత్యాసాలు అలాగే పోలికలను ఉన్నాయా?**

   సైన్యముపై అధికారము.... దేవుని ఎదుట దూతలున్నారు, ప్రభుత్వమూ సైన్యము కలిగియున్నది. మనము పాటించుటకు దేవునియొద్ద ఆజ్ఞలున్నాయి. ప్రజలు తప్పు చేసినప్పుడు ప్రభుత్వము వారిని జైలులో వేస్తుంది; మన పాపముల నిమిత్తము మనము శిక్షించబడకుండునట్లు దేవుడైతే తన స్వంత కుమారుడైన యేసుని పంపి మన అపరాధములకొరకు ప్రాయశ్చిత్తం చేశాడు. కొన్నిసార్లు ప్రభుత్వం మారుతుంది కానీ దేవుడు ఎన్నడు మారడు. మనము నిత్యత్వములో జీవించునది దేవుడు మనకొరకు ఏర్పరచిన మన భవిష్యత్తు కానీ మన నిత్యత్వము గూర్చి ప్రభుత్వము ఏమి చేయలేదు.

## ఇంటిపని 3

“నేను” అనే పదమును ఈ దినమంతటిలో చెప్పకుండ ఉండుటకు ప్రయత్నించండి. “నేను” అని ఏదైనా విషయమును గూర్చి పొగడ్తగా చెప్పాలని శోధించబడినప్పుడు “నేను గొప్పవాడిని కాను” అని మిమ్ము మీరు సవరించుకుంటూ వేరేవాటి మీద మీ ధ్యాసను మళ్ళించుకోండి.

## దానియేలుతో నాటికలు 3

ఉపాధ్యాయులు : మరియొకసారి స్వాగతం దానియేలు!

దానియేలు : వందనాలు. తిరిగి మిమ్మల్నిలా చూడడం చాలా సంతోషాన్ని కలిగిస్తుంది. ఈ దినము మీకోరకు మరియొక నిజమైన కథను తీసుకొనివచ్చాను. ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్నప్పుడు ఒక రోజు రాజైన నెబుకద్నెజరు నన్ను పిలిపించాడు. అతనికి ఒక విచిత్రమైన కలవచ్చింది, అది వాస్తవంగా జరిగిన సంగతిలాగా ఉండి దానిని మరచిపోలేకపోయాడు. రాజు ముందు ఆ కలయొక్క భావమును చెప్పుటకు దేవుడు సహాయపడ్డాడు. మంత్రగాళ్ళు శకునిగాండ్రులు ఈ సారికూడా కలయొక్క భావమును చెప్పలేకపోయిరి గనుక రాజు నన్ను పిలిచాడు. నాలో దేవుళ్ళ ఆత్మలున్నాయని అతడు చెప్పాడు. నా దేవుని గూర్చి అతడు ఎక్కువగా అర్థం చేసుకోలేడు, అయితే దేవుడు నాతో ఉన్నాడని అతడు గుర్తించాడు. భూమంతటిని కప్పియున్న ఒక్క చెట్టును, అది నరికివేయబడి ఇత్తడితోను ఇనుముతోను బందించబడియున్నట్లు మరియు అతడు పశువు మనస్సు కలిగి అడవిలో నివసిస్తూ గడ్డి మేయునని పరలోకమునుండి వచ్చిన దేవా దూత చెప్పిన సంగతులను గూర్చి అతడికి వచ్చిన కలను నాకు చెప్పాడు. రాజు ఈ సంగతులను నాతో చెప్పుచుండగా, దేవుడు ఆ కలయొక్క భావమును నాకు తెలిపాడు. రాజు మతిభ్రమించి పశువులాగ ప్రవర్తించును, తన రాజరికము తిరిగి స్థాపించబడునంతవరకు అడవిలో నివసిస్తాడని మరియు ఇది రాజుకు చెడు వార్త నేను అర్థం చేసుకున్నాను.

ఉపాధ్యాయులు : రాజుకు ఒక చెడు వార్తను చెప్పడం అంటే భయంకరంగ ఉంటుంది. రాజు నీమీద కోప్పడ్డాడ?

దానియేలు: అవును, నాకు చాలా భయమేసింది. చాలా సంవత్సరాలనుండి నేను రాజుగారి నమ్మకమును సంపాదించుకొనియున్నాను, అయితే ఇప్పుడు ఈ విషయం చెప్పడం ప్రమాదకరమే. కానీ అతనికి సత్యమును చెప్పి అతడు మారుమనస్సుపొందుటకు ఒక అవకాశం ఇవ్వడం మంచిదని నాకు తెలుసియుండెను. అతని దుష్టత్వం వదిలిపెట్టి, కృంగిన ప్రజలను ఆదరించాలని నేను రాజుకు సలహా ఇచ్చాను. ఒక సంవత్సరం గడిచిపోయింది మరియు అందరు ఈ సంగతులను మర్చిపోయియున్నప్పుడు ఆకస్మికంగా రాజు మతి భ్రమించింది. ఇదంతా జరిగినప్పుడు నేను అక్కడ లేను, అయితే రాజు ఈ సంగతులను గూర్చి తన సంరాజ్యంలో ఉన్నవారందరికి ఉత్తరం వ్రాసాడు. అతని రాజ్యమును మరియు అతడు పొందుకొనియున్న ఘనతంతా తన స్వంత కృషియే అని అహంకారంతో విర్రవీగాడు. చాలా కాలము గడచిన తర్వాత అతడు ఆరోగ్యవంతంగ మరియు సాధారణమైన స్థితికి వచ్చాడు, వెనువెంటనే అతడు మరల రాజైయ్యాడు. తర్వాత ఈ సంగతులన్నిటిని గూర్చి వివరిస్తూ రాజ్యమంతటికి ఉత్తరం వ్రాసాడు.

ఉపాధ్యాయులు : అతనికి మతిభ్రమించిన సంగతి రాజ్యమంతటికి చెప్పాడా? దీని ద్వారా అతను తన గౌరవమును కోల్పోయియుండవచ్చు గదా.


దానియేలు: అతని మీద నా దేవుడు ఎక్కువ ప్రభావం చూపించియుండెను గనుక తన గౌరవ మర్యాదలను లెక్కచేయలేదు. దేవుడు ఎంత గొప్పవాడని మనము తెలుసుకున్నప్పుడు ఆయన ఉద్దేశ్యములు మాత్రమే మనము పాటిస్తాము. రాజు దేనిని దాచిపెట్టక కేవలము వాస్తవ సంగతులను మాత్రమే తన ఉత్తరంలో వ్రాసాడు మరియు సర్వలోకములకు దేవుడొక్కడే సార్వభౌముడు అని అతడు తెలుసుకొని దేవునిని స్తుతించాడు. మేము చెరలోనున్న కూడా దేవుడు ఈ రాజ్యంలో చేసిన ఈ సంఘటన యూదులైన మా అందరిని ఎంతగానో ప్రభావితం చేసింది. చాలాసార్లు దేవుని కొరకు మనం ఏదైనా చేయాలని లేక మనలోనే దేవుడు కార్య చేయగలడని అనుకుంటాం కానీ దేవుడు ఇటువంటి కార్యములను చేసి ఆయనే మహిమ పొందుకుంటాడు మరియు మనలందరిని అబ్బురపరచుతాడు.

ఉపాధ్యాయులు : ఈ రోజు కూడా మా మధ్యలోకి వచ్చినందుకు మీ చాలా వందనాలు దానియేలు. రేపటి దినం ఎస్తేరు మా మధ్యలోకి వస్తుంది, మీరు కూడా కొన్ని రోజుల తర్వాత మరల వస్తారు కదా?

దానియేలు: ఎస్తేరు కథ వినడానికి నేనుకూడా రేపు ఇక్కడ ఉండాలని అని ఆశిస్తున్నాను కానీ కుదరదు, మీ అందరిని రెండు రోజులలో మరల కలుసుకుంటాను.

## చర్య - 3

***సత్యమునే చెప్పించు వస్తువు***



పిల్లలందరూ వృత్తాకారము లేక అర్ధ వృత్తాకారములో కూర్చుంటారు. వృత్తంలో కూర్చొనియున్న పిల్లల తమకివ్వబడిన ఒక వస్తువును ఒకరినుండి మరొకరికి ఇస్తూ ఉండాలి. ఆ వస్తువు ఎవరి చేతిలో ఉందో వాళ్ళ పక్కనున్న వారు ఆ వస్తువును తీసుకొనేంతవరకు వాళ్ళు సత్యమునే చెప్తూ ఉండాలి (ఉదాహరణకు : చూడడానికి బాగుండవు కాబట్టి నాకు అరటిపండు ఇష్టంలేదు). ఆ వస్తువును అలాగే ఒకరినుండి మరొకరికి ఇవ్వమనండి మరియు ఎవ్వరికి ఒక్క నిమిషంకంటే ఎక్కువ సమయం ఇవ్వకండి.

## రాజు విందు భోజనం 3

### ***రాజు కలలో వచ్చిన చెట్టు***



కావలసిన పదార్థాలు:

- అరటిపండు
- పచ్చ రంగుగల పండ్లు లేక కూరగాయలు (ద్రాక్ష పండ్లు, తరిగిన కీర దోసకాయ లేక పూకోసు)

అదనపు వస్తువులు :

- సన్నగా తరిగిన మాంసము
- క్యారెట్ ముక్కలు



సూచనలు :

1. చెట్టు యొక్క కాండములాగ అరటిపండును గిన్నెలో పెట్టండి.
2. పెద్ద చెట్టుకున్న ఆకులులాగ పచ్చ రంగుగల పండ్లను పెట్టండి.

అదనపుగా :

1. సన్నగా తరిగిన రెండు మాంసపు ముక్కలను గుండ్రంగా చుట్టి, సీతాకోకచిలుక రెక్కలువలె వాటిని గిన్నెలో పెట్టండి.
2. సీతాకోకచిలుక దేహములాగ క్యారెట్ ముక్కలను పెట్టండి.

***ఇప్పుడు రాజు కలలో వచ్చిన చెట్టును సంతోషంగా ఆరగించండి!!***

## ఆటల తోట 3

### *వేడి ఆలుగడ్డ*



అబ్బాయిలందరూ ఒక వృత్తం మరియు అమ్మాయిలందరూ ఒక వృత్తంలో కూర్చోండి లేక అందరిని కలిసి ఒక పెద్ద వృత్తం చేయండి. వారికి ఒక బంతి, బెలూన్ లేక ఏదైనా వస్తు ఇవ్వండి. ఆటను తొందరగా ముగించడానికి ప్రతి 15 మందికి ఒక వస్తువు ఇవ్వొచ్చు. మీరు సంగీతం లేక మ్యూజిక్ ప్రారంభించిన వెంటనే పిల్లలు తమకివ్వబడిన వస్తువును తమ ప్రక్కన ఉన్న వారికి ఇవ్వాలి కానీ ఆ వస్తువును వారి దగ్గర ఎక్కువ సేపు ఉంచుకోకూడదు. మూజిక్

ఆపినప్పుడు ఆ వస్తువు ఎవరి చేతిలో ఉంటుందో వారు ఆటలో నుండి తొలగిపోతారు. ఆకరివరకు అవుట్ కాకుండా ఉన్న ఆ ఒక్కరు ఆటలో విజేతగా నిలుస్తారు.

### *ముఖము మీద బిస్కెట్*



కొంతమంది పిల్లలను ఎన్నుకోండి మరియు ఒక్కొక్కరికి ఒక్కొక్క బిస్కెట్ ఇవ్వండి. బిస్కెటును వాళ్ళ నుదిట మీదనుంచుకోవాలి. ఆట మొదలవ్వంగనే పిల్లలు తమ చేతులను ఉపయోగించకుండ తమ నుదిటిపై ఉన్న బిస్కెటును నోటిలోకి తెచ్చుకోవాలి. ఎవరిదైన బిస్కెట్ క్రింద పడితే వారు ఆటలోనుండి అవుట్ అవుతారు. ప్రతి ఒక్కరికి ఒక్క బిస్కెటుకు ఒక్క నిమిషం ఇవ్వబడుతుంది. ఎవరైతే రెండు నిమిషాల లోపు రెండు బిస్కెట్లను తినగలగుతారో వారు విజేతలుగా నిలుస్తారు.

# 4. ధైర్యము తన కంటే ఇతరులను ముందు వరసలో ఉండునట్లు చేస్తుంది
## ఎస్తేరు 3 - 9 : తన ప్రజలకొరకు రక్షణ

### ఆసక్తి పుట్టించు సైగ / చెప్పట్లు 4

"ధైర్యము తన కంటే ఇతరులను ముందు వరసలో ఉండునట్లు చేస్తుంది"

1. ఇద్దరు పిల్లలు ఎదురుబదురుగా నిలబడి ఒకరి అరచేతులతో మరొకరి అరచేతులను చెప్పట్లు కొట్టువిధంగా కొట్టాలి, తర్వాత అరచేతి వెనుక భాగముతో కొట్టుకోవాలి మరల అరచేతులతో కొట్టుకోవాలి.
2. పిడికిళ్ళు బిగించి, పిడికిళ్ల పైన కొట్టండి తర్వాత క్రింద కొట్టండి మరల పైన కొట్టండి.
3. ఆకాశం వైపునకు చేతులు చూపిస్తూ, భుజము మరియు మోచేతులను మూడుసార్లు క్రిందికి ఆడించండి.

### కంఠత వాక్యం 4

1 యోహాను పత్రిక 3:16 "యేసు క్రీస్తు మన కోసం తన ప్రాణం అర్పించాడు. ప్రేమంటే ఇదే. మనం కూడా మన సోదరుల కోసం మన ప్రాణం అర్పించాలి."

### నాటిక 4 : ఒంటెయొక్క అందాల పోటి

కేమిలియా : ఓహ్.. నాకు చాలా కంగారుగా ఉంది!

కేమ్లూట్ : ఎందుకు కంగారుపడుతున్నావు కేమిలియా? నువ్వు బాగా చేస్తావని నాకు నమ్మకముంది.

కేమిలియా : ఈ అందాల పోటిలో నేను గెలుపొందే అవకాశం లేదు! నృత్య పోటీలు ఒక విధమైనది, అయితే ఇది చాలా భిన్నమైనది. ఓహ్.. నాకు ఈ పెద్ద ముక్కు ఇంత పెద్ద పాదాలు లేకపోయుంటేనా! అబ్బాయిలకంటేను నాకు పెద్ద ముక్కు మరియు పెద్ద పదాలు ఉన్నవని చూసి ఇంటి దగ్గర అమ్మాయిలు ఎప్పుడు నన్ను చూసి నవ్వుతుండే వారు! నేను ఏమి చేయను, నేను ఏమి చేయను?

కేమ్లూట్ : ప్రపంచంలో ఒక్క పెద్ద ముద్రను విడిచిపెట్టు? కిక్-బాక్సింగ్లో గెలువు?

కేమిలియా : హేయ్! మా యజమాని గెల్చినదంత పేదలకు ఇవ్వాలని అనుకుంటున్నాడు అందుకని నేను కచ్చితంగా అందులో గెలవాలి. ఇది చాలా ప్రాముఖ్యమైన విషయము!

కేమ్లూట్ : నిన్ను గూర్చి ఇతరులు ఏమనుకుంటారో అనే దానికన్నా అంతరంగంలో నువ్వు ఏమైయున్నావో అది ప్రాముఖ్యమన్న సంగతి నీకు తెలిదా?

కేమిలియా : అవునా? అయితే నా ముక్కు??

కేమ్లూట్ : నీ ముక్కును గూర్చి ఆలోచించవద్దు. నీవు సాధ్యమైనంత మంచి ఒంటేగా ఉండుటకు అలాగే ఇతరులు దేవుని గూర్చి తెలుసుకొనునట్లు వారిపట్ల జాలి కలిగియుండుటకే నివ్వు ఇక్కడున్నావు! జాలి మరియు ఆలోచనాత్మకంగ ఉండులాగున నీ దృష్టియుంచు.

కేమిలియా : అయితే నా అందం గురించి ఏమంటావు?

కేమ్లాట్ : ఇక్కడ రా, నీ ముఖముకు కొద్దిగా మేకప్ వేస్తాను. (పిల్లలకు కనిపించు విధంగా కొద్దిగా పొడరును గాలిలో చిమ్మండి. కేమ్లాట్ మరియు కేమిలియా ఇద్దరు దగ్గుతారు మరియు తుమ్ముతారు.) అదికాదేమో. బొటోక్స్ ఇంజెక్షన్ వేస్తె ఎలా ఉంటుంది?

కేమిలియా : వద్దు, అది మోసము మరియు నన్ను పోటిలో నుండి తొలగిస్తారు!

కేమ్లాట్ : నీ కంటికి కొద్దిగా ఐలైనర్ వేస్తాను ముందుకురా... (కేమ్లాట్ తన నోట్లో ఐలైనర్ పట్టుకుని వింతగా నడుస్తూ కేమిలియా దగ్గరకు వెళ్తాడు...) కదలొద్దు.

కేమిలియా : యాక్! వద్దు, అది అవసరం లేదు. మీరు నన్ను ప్రోత్సహించినందుకు వందనాలు. దేవుడు నన్ను చేసిన విధంగానే నేను అందాల పోటిలకు వెళ్తాను మరియు మీరు చెప్పినట్లు నేను జాలికలిగి ఇతరులపట్ల ఆలోచనాత్మకంగా ఉంటాను. ఓహ్, ఇప్పుడు నా అవకాశం.

కేమిలియా స్టేజినుండి వెళ్లిపోతుంది.

కేమ్లాట్ : నువ్వు చాలా దూరం నుండే వాసిన పసిగట్టుతావు గదా, ఆహారం ఎక్కడుందో నాకు చెప్పు! హిహ్హిహ్హి! నాకు ఆకలేస్తుంది.

ప్రకటన చేయువాడు: ఈ పోటిలో 19.7 పాయింట్లతో విజయం సాధించింది.... కేమిలియా! ఒంటెల అందాల పోటిలలో ప్రాముఖ్యంగ ఉండవలసిన రెండు అంశాలలో అంటే తన ముక్కు మరియు తన పాదాలను గూర్చి ఆమె ఈ విజయం స్వంతం చేసుకుంది.

## ముఖ్య పాఠం 4

పునఃస్వాగతం! ఈ రోజు మనం ధైర్యమును గూర్చి మరికొన్ని విషయాలను నేర్చుకుందాం. బబులోను సామ్రాజ్యంను మాదీయులు మరియు పారసీయులు స్వాధీనం చేసుకున్నారు. కొంతకాలం తర్వాత, రాజైన అహష్వేరోషు తన రాజ్యమును చూపించుకోవడానికి ఒక పెద్ద విందును ఏర్పాటు చేసాడు. ఈ పెద్ద విందులో వస్తి రాణి అవిధేయత చూపింది. రాజు ఆమెను విడిచిపెట్టి ఆమె స్థానంలో వేరొక స్త్రీకొరకు వెదకుచున్నాడు. యూదులలో ఎస్తేరు అనబడిన ఒక యువతి చాలా రూపవతిగాను, సున్నిత స్వభావం కలిగినదిగాయుండెను. ఆమె చుట్టూ ఉన్నవారందరికి ఆమె సౌందర్యవతిగ కనబడెను గనుక రాజు ఆమెను తన రాణిగా చేసుకొనెను. ప్రారంభ పాఠాలలోని మన స్నేహితులు మీకు గుర్తున్నారా? దేవుని మహిమార్థమై మరియు ఇతరుల క్షేమముకొరకని వారందరికి మంచి స్థానాలు ఇవ్వబడ్డాయి. ఈ కథ కూడా వాటివంటిదే; ఎస్తేరు సౌందర్యము మరియు రాణిగా తన స్థానము ఇతరుల క్షేమముకొరకు తనకివ్వబడియుండెను. “ధైర్యము తన కంటే ఇతరులను ముందు వరసలో ఉండునట్లు చేస్తుంది” అని అందరు చెప్పండి.

హామాను అనే ఒక దుష్ట వ్యక్తి యూదులందరిని చంపేయాలని ఆలోచించాడు. ఒక నిర్ణీతమైన రోజు సామ్రాజ్యంలో ఉన్న యూదులందరిని చంపుటకు అతడు రాజుతో మాట్లాడి శాసనము చేయునట్లు రాజును ఒప్పించెను. అందరు కంగారుపడ్డారు! ఎస్తేరును పెంచి పోషించిన ఆమె పిన్నతండ్రియైన మొర్దెకై ఈ సంగతులను గూర్చి ఎస్తేరుతో చెప్పాడు మరియు ఆమె ఏదైనా చేయాలని కోరాడు. ఇది చాలా భయానకమైన సంగతి, ఎందుకంటే రాజు పిలవనిదే ఎవరైనా అతడిని కలుస్తే వారిని ఉరివేస్తారు! తన ప్రజలను రక్షించుటకొరకే ఆమె రాణిగ నియమించబడియుండవచ్చని మొర్దెకై ఆమెకు జ్ఞాపకం చేసాడు. ఇతరులు నిత్యత్వంలో పరలోకంలో నివసించునట్లు వారికి యేసును గూర్చి చెప్పడం ద్వారా, నిందింపబడినవారి పక్షమున నిలబడడం ద్వారా, తప్పు చేయుటకు బదులుగా యేసును వెంబడించునట్లు ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారా, ఇతరులను భాదపరచిన సత్యమునే మాట్లాడడం ద్వారా లేక నీ గురించి

ఇతరులు తప్పుగా మాట్లాడుకుంటున్న ఏకాంతంలో ఉన్న వారికి సహాయం చేయడం ద్వారా మీరు ధైర్యవంతులుగా ఉండగలరు. "ధైర్యము తన కంటే ఇతరులను ముందు వరసలో ఉండునట్లు చేస్తుంది" అని అందరు చెప్పండి.

మొర్దెకై మరియు పట్టణంలోని యూదులందరూ ఆమెకొరకు ప్రార్థించాలని ఎస్తేరు కోరింది. ఏదైనా భయంకరమైన పని మీరు చేయవలసినప్పుడు, ధైర్యము మరియు సహాయంకొరకు దేవునికి ప్రార్థించండి! తర్వాత ఎస్తేరు ఎంతో సాహసం చేసి రాజు ముందు నిలబడింది. రాజు ఎస్తేరును చూచి ఆమె ప్రాణాలను కాపాడుటకు తన బంగారు దండమును చాపి ఆమెకు ఏమికావలెనని అడిగాడు. ఆమె సిద్ధపరచిన విందుకు రాజును ఆహ్వానించింది, తర్వాత రెండవ విందుకు కూడా రాజును ఆహ్వానించింది. బహుశః హామాను గురించి చెప్పుటకు ఆమె భయపడియుండవచ్చు లేక ముందుగానే అల ప్రణాళిక వేసుకొనియుండవచ్చు. మనకు తెలిదు. అయితే ధైర్యము పరిపక్వంగా ఉండనవసరం లేదు. మీరు వాంతి చేసుకొనునంత భయపడితే ఎలా? పర్వాలేదు! బాత్రూంలోకి వెళ్లి వాంతి చేసుకొని తర్వాత వచ్చి ఇతరులకు మంచి చేయండి. మీరు ఎంతగా భయపడియున్నారో, మంచి చేసేటప్పుడు మీరు అంత ధైర్యవంతులౌతారు. "ధైర్యము తన కంటే ఇతరులను ముందు వరసలో ఉండునట్లు చేస్తుంది" అని అందరు చెప్పండి.

ఎస్తేరు మాటలు విన్న రాజు, మొర్దెకైకొరకు సిద్ధపరచబడియున్న ఉరికొయ్యమీద హామానును ఉరి తీసాడు. యూదులు తమను తాము రక్షించుకొనునట్లు రాజు వారికి అనుమతి ఇచ్చాడు. దుష్టుడైన హామాను తలచినదానికి భిన్నంగా ఆ సామ్రాజ్యమంతటిలో యూదులకు విశేషమైన ఆధిక్యతను పొందుకున్నారు. తర్వాత సామ్రాజ్యమంతటిలో రాజు మొర్దెకైను రాజు తర్వాత అధికారిగా నియమించెను అప్పుడు మొర్దెకై యూదులందరికొరకు మంచి కార్యములను చేసాడు. మీరు ధైర్యముగా ఏదైనా చేసినప్పుడు ఈ విధంగానే జరుగకపోవచ్చు. మీరు కోరుకున్నట్లు పనులు జరుగకపోవచ్చు. అయితే ధైర్యముగా ఇతరులను మీ ముందు నిలువబెట్టుకున్నప్పుడు మరియు దేవుని ప్రేమకొరకు నిలబడినప్పుడు, మీ జీవితంలో సర్వసృష్టికి రాజైన యేసు మీ జీవితం ద్వారా మహిమపొందుతాడు. నీలో దేవుని కార్యములను అందరు చూస్తారు, అప్పుడు వారందరూ మీ మంచి క్రియలు నిమిత్తము దేవుని స్తుతించగా సర్వశక్తిగల దేవుడు మిమ్మును మెచ్చుకుంటాడు. "ధైర్యము తన కంటే ఇతరులను ముందు వరసలో ఉండునట్లు చేస్తుంది" అని అందరు చెప్పండి.

## సామ్రాజ్యంలో హస్త కళాకృతులు 4

### ఫోటో ఫ్రేమ్





**అవసరమైన వస్తువులు**

* ఫోమ్ లేక రంగుల కాగితం మీద ఫ్రేమ్ నమూనా
* 3 కాగితపు కిరీటాలు
* “నేను ధైర్యంగా ఉన్నాను” అనే అక్షరాలు
* ½ జ్యూస్ త్రాగే స్ట్రా
* రింగుల రిబ్బన్
* అంటూ లేక గ్లూ

**సూచనలు**


* ఫ్రేమ్ నమూనాను కత్తిరించి అదనపు ముక్కలను తీసేయండి.
* దానిని అర్ధంగా మడచండి తర్వాత 3 వైపులా అంటించండి. 4వ వైపు ఫోటో పెట్టుటకు అంటించకుండ వదలండి మరియు స్ట్రా పెట్టుటకు పైన భాగంలో మడచి వదలండి.
* ఫ్రేమ్లో పెట్టుటకు ఎస్తేరు చిత్రమును ప్రింట్ తీసుకోండి లేక పిల్లలు ఆమె చిత్రంను గియ్యనియండి.
* కిరీటమును మరియు “నేను ధైర్యంగా ఉన్నాను” అనే అక్షరాలను అలంకరించండి.
* పై భాగంలో మడచి వదలిన స్థలములో స్ట్రా పెట్టండి మరియు గోడకు తగిలించుటకు స్ట్రా రెండువైపుల రింగుల రిబ్బన్ కట్టండి.


## రాజభవనంలో తరగతి 4















73



## ప్రశ్నోత్తరాలు 4

1. **ఈ రోజు మనం నేర్చుకున్న కథలోని వ్యక్తుల పేర్లు ఏమి?**

   రాజైన అహష్వేరోషు, వష్తి రాణి, ఎస్తేరు, హామాను, మొర్దెకై

2. **ఎటువంటి విషయాలు మీకు భయము కలిగిస్తాయి?**

   ఈ సమాధానాలు చెప్పుకోవచ్చు : చీకటి, సాలెపురుగు, పాములు, కుక్కలు, ఆయుధాలు, పరిచయం లేని వ్యక్తులు, పెద్ద శబ్దం, ప్రజాదరణ కోల్పోవడం, బెదిరింపులు, ఇల్లు లేక పాఠశాల మారడం.

3. **ఎస్తేరు ఎటువంటి ధైర్య సాహసవంతమైన పనిని చేసింది?**

   ఎస్తేరు రాణిగా ఉండి, ఆహ్వానం లేకుండానే రాజును కలవడానికి వెళ్ళింది, రాజును విందుకు ఆహ్వానించింది, యూదులందరిని చంపాలనే హామాను ఆలోచనను గూర్చి రాజుకు చెపింది.

4. **మీరు ఎటువంటి ధైర్య సాహసవంతమైన పనిని చేయగలరు?**

   దేవునిలోని మీ విశ్వాసం గూర్చి ఇతరులకు చెప్పడం, పాఠశాలలో ఎవరైనా బెదిరిస్తే వాటిని ఎదురించడం, మీ తల్లిదండ్రులతో నిజాయితీగా ఉండడం.

5. **హామాను రాజుతో ఒక నిర్దిష్టమైన రోజు యూదులందరిని చంపాలనే శాసనమును చేయించెను: రాజైన అహష్వేరోషు ఈ శాసనమును ఎందుకు మార్చలేదు?**

   బబులోను సామ్రాజ్యము మాదీయులు మరియు పారసీయులు స్వాధీనం చేసుకున్నారు గనుక వారు ఒకసారి చేసిన శాసనమును తిరిగి మార్చలేరు.

## ఇంటిపని 4

ధైర్యంగా ఉండుటకు అలవాటు చేసుకోండి మరియు మీరు క్రైస్తవులని ఎవరికైనా చెప్పండి.

## దానియేలుతో నాటికలు 4

ఉపాధ్యాయులు : ఈ రోజు మనలను కలుసుకొనుటకు ఒక ప్రత్యేకమైన వ్యక్తి వస్తున్నారు. అందరు కలిసి రాణియైన ఎస్తేరును ఆహ్వానించండి!

ఎస్తేరు : అందరికి హాయ్. మీ అందరిని కలుసుకోవడం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తుంది.

ఉపాధ్యాయులు : రాజైన అహష్వేరోషు ఆహ్వానించిన ప్రముఖులు ఎదుటకు వష్తి రానందుకు రాజు ఆమెను రాణి స్థానంనుండి తొలగించాడు అప్పుడు నన్ను పెంచుతున్న నా పిన్నతండ్రియైన మొర్దెకైతో నేను ఉండేదానిని. అమ్మాయిలందరిని ఒక విధమైన అందాల పోటిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు అందులో ఎవరిని రాణిగా ఎంపిక చేయాలని చూసారు. నేను మొర్దెకైను విడిచి వెళ్లేందుకు భయపడ్డాను కాని అతడు నన్ను ధైర్యపరచాడు. ఒక సంవత్సరమంత సిద్ధపాటులోను మరియు సౌందర్యముకొరకు పరిమళ క్రియలలోను గడిపాము. కొంతమంది అమ్మాయిలు వంకర బుద్ధిగలవారిగా ఉండిరి, మరికొందరు మంచివారిగా ఉండిరి మరియు అందులో చాలామంది నాకంటే అందంగా ఉన్నారనుకున్న. అయితే మాపైనున్న అధికారి దృష్టిలో నేను దయపొందితిని మరియు రాజును కలిసే నా అవకాశం వచ్చినప్పుడు ఆ అధికారి నాకు ఏమి చెప్పెనో దానితప్ప వేరేమి నేనేను చేసుకోలేదు. అతడు నన్ను ఎందుకు ఎన్నుకున్నాడో నాకు తెలియదు కానీ కొద్దిసేపట్లోనే నేను ఆ సామ్రాజ్యాన్నికి రాణిగా ఏర్పరచబడ్డాను.

ఉపాధ్యాయులు : వావ్, మీ కల నిజమైన క్షణం అది కదా! రాణిగ ఉన్నప్పుడు జీవితం ఎలా ఉంటుంది?

ఎస్తేరు : నేను రాజుకు ఉపచారము చేస్తాను, అనేకమార్లు విందులకు వినోదాలకు వెళ్తాను మరియు మన దేశానికి వచ్చిన అధికారుల భార్యలకు ఆతిథ్యాన్ని చేస్తాను.

ఉపాధ్యాయులు : హామానుకు ఏమి జరిగింది?

ఎస్తేరు : ఒక నిర్దిష్టమైన రోజు యూదులందిరిని చంపుటకు హామాను రాజుయొద్దనుండి శాసనమును తీసుకున్నాడు. నా ప్రజలకొరకు నేను ఎంతగానో భయపడ్డాను, అయితే నేనుకూడా యూదురాలు అని ఎవరికి చెప్పలేదు గనుక రాజగృహములో ఎవరికి ఈ విషయం తెలియదు. తర్వాత పరిస్థితులు మరింత విషమంగా మారిపోయాయి. నా పిన్నతండ్రియైన మొర్దెకైను హామాను ఇంటివద్ద ఏర్పరచిన పెద్ద ఉరికొయ్య మీద ఉరి తియ్యాలని అతడు అనుకున్నాడు. అయితే ఆ రాత్రి రాజు అనుమతి తీసుకోవడానికి హామాను వచ్చినప్పుడు, రాజు సమాచార గ్రంథములోని విషయాలను వింటున్నాడు మరియు నా పిన్నతండ్రి ఒక సమయములో రాజు ప్రాణాలను రక్షించిన విషయాన్ని గుర్తు చేసుకున్నాడు. హామాను మొర్దెకైను చంపాలని అనుకున్నాడు అయితే మొర్దెకై రాజ వస్త్రములు ధరించి గుఱ్ఱము మీద కూర్చుని యుండగా హామాను రాజు గౌరవ నిమిత్తము సంతవీధులలో అతని ఊరేగింపు దగ్గరుండి నడిపించవలసివచ్చెను.

ఉపాధ్యాయులు : ఇది నీ ప్రజలను ఆ శాసనం నుండి తప్పించిందా?

ఎస్తేరు : లేదు, ఎందుకంటే మాదీయులు మరియు పారసీయుల రాజ్యాలలో ఒకసారి చేసిన శాసనం తిరిగి మార్చబడదు. ఆ శాసనం గూర్చి మేము ఇంకా భయపడుతున్నాము.


ఉపాధ్యాయులు : అయితే మీరేమి చేసారు?

ఎస్తేరు : రాజు దగ్గర సహాయం కోరమని మొర్దెకై మరియొకసారి నన్ను బలపరచాడు. అది చాల భయానకం. నేను రాణిగ ఉన్నప్పటికి రాజు పిలువకుండ నేను అతడిని కలవడానికి వెళ్ళకూడదు ఒకవేళ వెళ్తే దానికి శిక్ష మరణదండనే. అయితే దేవుడు నన్ను ఇందుకొరకే రాణిగ చేసియుండవచ్చని ధైర్యము తెచ్చుకోవాలని మొర్దెకై చెప్పాడు. కొన్ని రోజులు యూదులందరూ నా కొరకు ఉపవాసం ఉండి ప్రార్థించారు. తర్వాత నేను సిద్ధపడి రాజు దగ్గరకు వెళ్ళాను. నేను భయపడుతున్న సంగతి చూపించుకొకూడదని ప్రయత్నిస్తున్న గాని నేను వణకుచుంటిని. రాజు నన్ను చూసి చిరునవ్వు నవ్వి నన్ను రక్షించుటకు తన రాజదండమును నావైపు చూపాడు మరియు నిల్చుని ఉండడం నాకు కష్టంగా ఉండెను. అప్పుడు నేను రాజును అలాగే హామానును విందుకు ఆహ్వానించాను దానితర్వాత మరియొకసారి వారిని మరియొక విందుకు ఆహ్వానించాను. తుదకు, ఒక చిన్న ప్రార్థన చేసుకొని, రాజు దగ్గర ఆ శాసనం గూర్చి మరియు నా ప్రజలను గూర్చి చెప్పాను. రాజు తర్వాత అధికారము హామానుపొందియుండెను కాబట్టి నా ప్రజలు మరియు నన్ను రక్షించుటకు బదులుగా రాజు హామానును రక్షించునేమో అని భయపడ్డాను. అయితే రాజు కోపగించుకొని మొర్దెకైకొరకు సిద్ధపరచపడిన ఉరికొయ్య మీద హామానును ఉరివేసాడు. తర్వాత రాజు మొర్దెకైని హామానును స్థానముకు పదోన్నతి చేసాడు అంతమాత్రముకాక మా ప్రజలు చనిపోకుండా తమ్మును తాము రక్షించుకొనట్లు రాజు తరఫున మేము మరియొక శాసనం వ్రాసాము.

ఉపాధ్యాయులు : మా మధ్యలోకి వచ్చినందుకు ఎస్తేరు మీకు చాలా వందనాలు.

ఎస్తేరు : నన్ను పిలిచినందుకు మీకు వందనాలు.

## చర్య 4




***ఇతరులను మనకు ముందు ఉంచడం***

ఇతరులను మనకు ముందు ఉంచుకోవడం ఎలా అని చూపించడానికి, ఒక కాగితంతో బంతిని చేయండి మరియు గుంపులో ఉన్నవారు ఒకరి మీద ఒకరు విసురుకోవాలి. ఆ బంతి ఎవరి చేతిలో ఉందో వాళ్ళు మనకు ముందు ఇతరులను ఎలా ఉంచుకోవచ్చు అని ఒక ఉదాహరణ ఇవ్వాలి. ఉదాహరణకు, తరగతి లోపలికి వచ్చేటపుడు మన తోటి విద్యార్థులను ముందు పోనివ్వాలి.

## రాజు విందు భోజనం 4

### *రాణి కలిగియున్న గొప్ప హృదయము*



***కావలసిన పదార్థాలు :***

- హృదయం ఆకారంలో ఉన్న కుకీ కట్టర్ లేక కార్డు మరియు చాకు
- పండ్ల ముక్కలు
- పుల్లలు (స్కీవర్స్)

***సూచనలు :***

1. కుకీ కట్టర్ ద్వారా పండ్లను హృదయం ఆకారంలో కత్తిరించండి. మీ దగ్గర కట్టర్ లేకపోతే, కార్డుతో హృదయ ఆకారం చేయండి. కార్డుతో చేసిన హృదయ ఆకారమును పండు మీద పెట్టి చాకుతో కత్తిరించండి.
2. పుల్లలకు ఈ హృదయ ఆకారంలో ఉన్న పండ్లు ముక్కలను కూర్చండి.

***ఈ అందమైన గొప్ప హృదయాలను ఆస్వాదించడానికి ఇతరుల కొరకు రాణియైన ఎస్తేరు కలిగియున్న గొప్ప హృదయాన్ని జ్ఞాపకం చేసుకోండి!***

## ఆటల తోట 4

### *బింగో లింగో*



పిల్లల సహాయంతో ఈ రోజు పాఠంకు అంటే ఎస్తేరు కథకు సంబంధించిన 50 లేక 60 పదాల పట్టికను సిద్ధం చేయండి. అందరు చూడగలిగిన స్థలములో ఈ పట్టికను ఉంచండి. ప్రతి పదమును ఒక చిన్న కాగిత ముక్కల మీద రాసి, వాటిని మడచి ఒక డబ్బాలో వేయండి. పిల్లలు బింగో కార్డులను స్వయంగా చేసుకుంటారు. ఒక కాగితమును తీసుకొని దానిని అర్ధానికి 2 సార్లు మడచినప్పుడు ఆ కాగితం మీద 16 గడిలు ఏర్పడతాయి. ప్రతి గదిలో వాళ్ళు ఒక పదమును వ్రాయాలి. పావులులాగా చిన్న రాళ్ళు లేక విత్తనములను ఉపయోగించవచ్చు. వారు ఆ కార్డును అనేకసార్లు వాడొచ్చు లేక తమ జతవారితో మార్చుకోవచ్చు. ఉపాధ్యాయులు డబ్బాలోని చీటిని తీసి అందులోని పదమును గట్టిగ చదవాలి. ఆ పదము ఎవరి కార్డులో ఉందో వాళ్ళు ఆ పదమును రాయి లేక విత్తనముంచాలి. అలా ఉపాధ్యాయులు పదాలు పిలుస్తుండగా ఎవరి కార్డులోని అన్ని పదాలు ముందు పిలువ బడుతుందో వాళ్ళు “బింగో లింగో!” అని అరవాలి. వారె విజేతలుగా నిలుస్తారు.

*ఒంటి పరుగు పందెం*



పిల్లలను ఒకొక్క జట్టుకు 10 - 15 మంది పిల్లలుగా సమానమైన జట్టులను ఏర్పరచండి. వారందరూ ఆడటానికి స్థలం వదిలి నిల్చుంటారు. గదికి మరో చివర ముగింపు రేఖను గీయండి. ఆట మొదలవ్వంగనే, ప్రతి జట్టులోని మొదటి వ్యక్తి ఒంటేలాగా శబ్దం చేసుకుంటూ ముగింపు రేఖవైపు పరుగెత్తాలి, అక్కడనుండి మరల అదేవిధంగా పరుగెత్తుకుంటూ తిరిగి ప్రారంభ రేఖ దగ్గరకు వచ్చి తన ప్రక్కనున్న విద్యార్థికి పరుగెత్తమని చెప్పాలి. ఇలా ప్రతి జట్టులోని అందరు వంతులు వారిగా పరుగెత్తాలి. ఏ జట్టులోని పిల్లలందరూ మొదట ఈ పరుగు ముగిస్తారో వారు విజేతలుగా నిలుస్తారు. ఈ ఆటను వివిధ రీతిలో ఆడవచ్చు : ఒక కాలుతో కుంటుకుంటూ పోవడం, ముగింపుకు పరుగెత్తడం, మొదలై రీతిలో ఆడవచ్చు.

## ఆసక్తి పుట్టించు సైగ / చెప్పట్లు 5

"ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది"

1. జతవనితో కలిసి రెండు చేతులతో చెపట్లు కొట్టండి
2. చేతులు ఒకదాని మీద మరియొకటి ఉంచి మరల చెప్పట్లు కొట్టండి
3. మొదటి చెప్పట్లు మరియొక సారి కొట్టండి
4. కుడి చేతులతో చెప్పట్లు కొట్టండి, తర్వాత ఎడమ చేతితో చెప్పట్లు కొట్టండి మరల కుడి చేతులతో చెప్పట్లు కొట్టండి
5. చివరిగా రెండు చేతులతో చెప్పట్లు కొట్టండి

## కంఠత వాక్యం 5

హెబ్రీ పత్రిక 10:36 "దేవుని ఇష్టాన్ని జరిగించిన తరువాత, ఆయన వాగ్దానం చేసిన వాటిని పొందడానికి మీకు సహనం కావాలి."

## నాటిక 5 : ఒంటె గుంపుల ప్రయాణం

కేమిలియా : ఆహ్, ఈ ఎడారి ఎండ నా సుందర దేహాన్ని పాడుచేస్తుంది!

కేమ్లాట్ : నీ దేహం మీద వెంట్రుకులుండడం చాలా మంచిదైంది.

కేమిలియా : అవును, అయితే ఈ వెంట్రుకలతో ఇంకా వేడి అనిపిస్తుంది. మనమెందుకు ఇక్కడ ఉన్నాము? పర్షియాలోని మన ఇంటికి తిరిగి వెళ్ళాలని అనిపిస్తుంది. ఈ గుంపుతో మనము ఇంకా ఎంత దూరం నడవాలి?

కేమ్లాట్ : రోజంతా నడవాలి. రేపు మనకు ఏమి దొరుకుతుందని నీకు తెలుసా?

కేమిలియా : నడవాలి?

కేమ్లాట్ : సరిగ్గా చెప్పావు! మరుసటి దినము ఏమి జరుగుతుంది చెప్పు?

కేమిలియా : మనం నడుస్తము?

కేమ్లాట్ : అవును! నీకు ఈ విషయం ఎలా తెలిసింది?

కేమిలియా : ఆహ్! ప్రతి రోజు ఉదయం లేచి అదే ఆహారం తిని అందరు కలిసి ప్రార్థిస్తాం, తర్వాత నడవడం నడవడం, మరల మధ్యాహ్నం భోజనంకు ఆగి అదే ఆహారం తిని మరల ప్రార్థించి మరల నడవడం కొనసాగిస్తాం, తర్వాత రాత్రి కూడా అదే ఆహారం తిని ప్రార్థించి పండుకుంటాం. ఒకే పని మరల మరల చేసి నేను సోలిపోయాను! కలలో కూడా నేను నడుస్తున్నాను తెలుసా! నీకు ఇంకొక విషయం తెలుసా? నాకు దాహం వేస్తుంది! ఇది ఎప్పుడు జరగదు! ఇప్పుడు నేను ఆగవచ్చా?

కేమ్లాట్ : ఏంటి ఇక్కడ ఆగాలా? చూదాం.... అక్కడ నీళ్ళు లేవు. అటువైపు నీళ్ళు లేవు. ఉండు ఇటువైపు ఏంటది? అక్కడ నీళ్ళు లేవు. ఆగడానికి ఇది సరియైన స్థలము కాదు.

కేమిలియా : ఉఫ్.... కనీసం ఆగిన ప్రతి సారి మనం ప్రార్థించేడం ఆపుదామా? అది చాలా విసుగును కలిగిస్తుంది. అంతమాత్రమే కాదు మనతో ప్రయాణిస్తున్న వారందరూ ప్రార్థించడం వదిలిపెట్టారు, మనం ఇలా ప్రార్థించడం కనసాగిస్తుంటే వాళ్ళు విచిత్రంగా చూస్తున్నారు. ఎదిఏమైన నేను చెప్పినంత మాత్రాన మారరు కదా?

కేమ్లూట్ : ఇది ఒకరిని వినోదపరచే విషయం కాదు. మనకు దేవుడు ఎల్లప్పుడు అవసరమైయున్నాడు!

కేమిలియా : నీళ్ళకన్న ఎక్కువ అవసరమా?

కేమ్లూట్ : అవును! సన్ స్క్రీనుకన్న అవసరం. లేక మొబైల్ కన్నా అత్యావసరమైయున్నాడు.

కేమిలియా : సరేలే, తొందరలో నేను పడిపోతాను తర్వాత నువ్వే నన్ను మోసుకొని పోవాలి.

కేమ్లూట్ : ఏయ్! నాకు కూడా దాహం వేస్తుంది. ఒక్కొక్క అడుగు వేస్తూ నిదానంగా నడువుడు.

ప్రకటించువాడు : కొంతసేపు తర్వాత వారు సెలయేరును చేరుకుంటారు.

కేమిలియా : అబ్బ! నేను చనిపోతానేమో అని అనుకున్న!

కేమ్లూట్ : (నములుతూ) మనమందరమూ చనిపోతాము!!! (స్టేజి క్రిందికి తలవంచి కొద్దిగా ఆహారం తింటుంది)

కేమిలియా : నువ్వు ఆ ఒంటెలు మాటలను విన్నావా?

కేమ్లూట్ : వేరే రాజ్యములనుండి లైసెన్స్ ప్లేట్ వేసుకొని వచ్చియున్న ఆ ఒంటెల మాటల?

కేమిలియా : అవును. వారందరూ మనకంటే ముందు అంటే నిన్నే వచ్చారంట. వాళ్ళు ఎన్నో రకాల పాములు, దొంగలు మరియు ఇసుక తుఫాను...

కేమ్లూట్ : తర్వాత తుమ్ములు, కాళ్ళ పుండ్లు మరియు (సుదీర్ఘమైన శ్వాస తీసుకొని) పైపై లేదని మాట్లాడుకొనుచున్నారు! (తినడం కొనసాగిస్తుంది)

కేమిలియా : ఇంతవరకు దేవుడే మనలను రక్షించాడు అని అనిపిస్తుంది. నీకు ఈ విషయం తెలుసా? ఈ సెలయేరు దగ్గర ఆహారం నీళ్ళు ఉండడం చూసి నాకు చాలా సంతోషంగా ఉంది.... దేవునితో నేను మాట్లాడడానికి ఈ స్థలం బాగుంటుంది. ఇది ఒక విధమైన పట్టుదల అని అనిపిస్తుంది ఎందుకంటే కష్టకాలంలో దేవునితో సమయం గడపడం ద్వారా దేవుడు ఇప్పుడు మనకు అన్ని అనుకూలపరచియున్నాడు.

కేమ్లూట్ : అవును, నాకు కూడా అలానే అనిపిస్తుంది. హేయ్, నువ్వు దానిని తింటావా? నాకు ఆకలివేస్తుంది.

## ముఖ్య పాఠం 5

ఈ విబిఎస్ కార్యక్రమముకు మీకు తిరిగి స్వాగతం! ఈ వారమంతా మనము అనేక విధాలైన ధైర్యలను గూర్చి నేర్చుకొనియున్నాము. ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది అనే విషయాన్ని ఈ రోజు నేర్చుకుందాం. “ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది!” అని అందరు కలిసి చెప్పండి. పట్టుదల అంటే మీరు చేస్తున్న పనులను ఆపకుండా చేయడం అని అర్థము. నువ్వు నిన్నటి రోజు ఏమి చేసిన పర్వాలేదు. యేసును వెంబడించుటలో నువ్వు మంచిగా చేసుంటే మీకు జోహార్లు! అయితే నిన్నటి రోజును నమ్మకు; ఈ రోజు తిరిగి మంచి పని చేయండి. ఒకవేళ మీరు యేసును వెంబడించుటలో తప్పిదము చేసుంటే, చింతించకండి ఎందుకంటే మీ పాపములకొరకు ఆయన సంపూర్ణంగా ప్రాయశ్చిత్తం చేసియున్నాడు. అయితే నిన్న మీరు చెపిన తప్పిదము ఈ రోజు మీరు చేసే మంచి పనిని ఆపకూడదు! “ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది!” అని అందరు కలిసి చెప్పండి.

ధైర్యము కలిగియుండడం ద్వారా మనము దేవుని ప్రథమ స్థానంలో ఉంచలేము కానీ పట్టుదల కలిగియుంటే ప్రతి రోజు మనం దేవుని ప్రథమ స్థానంలో పెట్టుగోలము. దేవుణ్ణి ఒక్క రోజు మాత్రమే నమ్మకండి బదులుగా ప్రతిరోజూ నమ్మండి. మీ కంటే ఇతరులకు అవకాశం ఇవ్వడం కేవలం ఒక్క రోజు మాత్రమే పాటించకండి కానీ ప్రతిరోజూ పాటించండి. ప్రతి రోజు దేవుని సన్నిధిలో మనముండాలని, ఆయనకు విధేయత కలిగియుండాలని మరియు మనకు ఇష్టము లేకపోయినా మంచి పనులు చేయాలని యేసు మనకు చెప్పియున్నాడు. మనము దానియేలును గూర్చి మొదటి రోజు నేర్చుకున్నాము కదా, అతడు క్రమం తప్పకుండ రోజు మూడు సార్లు ప్రార్థించేవాడు. అదే సమయంలో అతడు ఒక గొప్ప నిర్వాహకుడుగ ఉండెను గనుక రాజైన దర్యావేషు రాజ్యమంతటి మీద దానియేలుకు అధికారం ఇవ్వాలని తలంచాడు. ఈ విషయం ఇతరులలో ద్వేషం పుట్టించింది మరియు వారు దానియేలు ప్రార్థన చేయు నియమమును ఉల్లంఘించు విధంగా ఒక శాసనంను దర్యావేషు చేత మోసపూరితంగా చేయించారు. “ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది!” అని అందరు కలిసి చెప్పండి.

రాజు శాసనంకు భయపడకుండా, దానియేలు తన గదిలోకి వెళ్లి ఎప్పటిలాగే రోజుకు మూడు సార్లు దేవునికి ప్రార్థించేవాడు. రాజులూ మరియు నియమాలకన్న దేవుడు గొప్పవాడూ సర్వశక్తిమంతుడూ అని నీవు గ్రహించినప్పుడు, ప్రతి మంచి విషయము కూడా దేవుని దగ్గరనుండే వస్తుందని గ్రహించి కష్టకాలములో కూడా నీవు దేవుణ్ణి స్తుతిస్తావు. ఒక రోజు దానియేలు ప్రార్థిస్తూ దేవుని సహాయం అడుగుచుండెను. ఆ సమయములోనే తన శత్రువులు అతనిని కనిపెట్టి అతని ప్రార్థన చట్టరహితమైన చర్య అని నిరూపించుటకు ప్రయత్నించారు. ఆ సమస్య వచ్చినప్పుడే దానియేలు దేవుని సహాయం కోరుచుండెను! రాజైన దర్యావేషు చాలా కంగారు పడ్డాడు మరియు దానియేలును కాపాడుటకు అన్ని విధాలుగా ప్రయత్నించాడు కానీ అతని ప్రయత్నాలు విఫలమైయాయి. మన జీవితంలో చాలాసార్లు మన సమస్యలనుండి విడిపించబడుటకు మన చుట్టూ ఉన్న అవకాశాలను వెతుకుతాము. రెండవ రోజు పాఠం మీకు జ్ఞాపకం ఉందా? ఏ పరిస్థితిలోను దేవుని నమ్మండి ఎందుకంటే దేవుడు సర్వజ్ఞానియైయున్నాడు మరియు ఎవరు చేయలేని విధంగా ఆయన మన సమస్యలనుండి విడిపించగలడు. “ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది!” అని అందరు కలిసి చెప్పండి.

దానియేలు సింహపు బోనులోనికి వేయబడ్డాడు మరియు అక్కడే ఆ రాత్రంతా గడిపాడు. ఎంత భయానకం! మీరు ఎప్పుడైనా సింహమును సమీపంలో చూసారా? ఒక చిన్న మూల్గు కూడా భూమిని కంపింపచేస్తుంది. అయితే సింహపు బోనులోనికి ఒక దేవదూతను పంపించి సింహపు నోళ్ళు మూయించి దేవుడు దానియేలును రక్షించాడు. ఆ సింహాలు పెద్ద బొమ్మలు ఉన్నట్లు దానియేలు వాటితో ఆ రాత్రంతా గడిపాడు. ఉదయమవ్వగానే, రాజైన దర్యావేషు అక్కడికి వచ్చి దానియేలు క్షేమంగా ఉండుటను చూసాడు. రాజు దానియేలు శత్రువులను ఆ సింహపు బోనులోనికి త్రోసాడు మరియు వారు ఆ బోను అడుగును తాకక ముందే సింహాలు వారిని చంపాయి. అదే సమయంలో తన సామ్రాజ్యంలోని ప్రజలంతా దానియేలు దేవుడినే ప్రార్థించాలని రాజైన దర్యావేషు శాసనం చేసాడు మరియు దానియేలును ఉన్నత స్థానముకు పదోన్నతి చేసాడు. “ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది!” అని అందరు కలిసి చెప్పండి.

దేవుడు ఎవరని, ఆయన సర్వాధికారియని మరియు ఆయన సర్వశక్తిమంతుడని తెలుసుకున్నప్పుడు, కష్టకరమైన పనులు చేయుటకు అంటే దేవునికి విధేయత కలిగియుండుటకు, ఆయనను ప్రేమించుటకు మరియు ఇతరులను ప్రేమించడం కష్టమైనా వారిని మనం ప్రేమించునట్లు మనకు ధైర్యాన్నిస్తుంది. దేవుడు ఎవరని మనం ఎక్కువుగా తెలుసుకోవాలంటే దానియేలువలె మనము దేవునితో

సమయం గడపాలి. మీరు ఏకాంతముగ ఉన్న పరిశుద్ధ గ్రంథం చదవాలి, ప్రార్థించాలి, ఆయనను మహిమపరచు పాటలు పాడాలి. మీరు ఈ సంగతులను చేయుచున్నప్పుడు దేవుడు ఎంత గొప్పవాడన్న విషయం మీకు ఎక్కువగా తెలుస్తుంది మరియు ఆయనకొరకు మీరు ఎక్కువ ధైర్యంగా ఉండగలరు. "ధైర్యము పట్టుదల కలిగియుండునట్లు చేస్తుంది!" అని అందరు కలిసి చెప్పండి.

## కేంద్రాలు చుట్టూ తిరుగుట

సామ్రాజ్యములో హస్తకళలు

సామ్రాజ్యంలో హస్త కళాకృతులు 5

### సింహ ముఖముగల ముసుగు



**అవసరమైన వస్తువులు**

* ముసుగు కొరకు కాగితపు నమూనా
* ముఖము కొరకు పసుపు రంగు ఫోమ్ లేక కాగితం
* చెవులు, కనుబొమ్మలు మరియు ముక్కుకొరకు నారింజపండు రంగు ఫోమ్ లేక కాగితం
* నోరుకొరకు తెల్లని ఫోమ్ లేక కాగితం
* రింగుల రిబ్బన్, 50 సెం.మీ.
* రంగులు
* అంటూ


**సూచనలు**

* ముసుగు నమునాను కత్తిరించి రంగులు నింపండి.
* ఫోటోలో చూపించిన విధంగా పసుపు రంగు ఫోమ్ / కాగితాన్ని అంటించండి.
* దానిపైన, నోరు మరియు ముక్కును అంటించండి. అదేవిధంగా ఫోటోలో చూపించినట్లు చెవులు మరియు కనుబొమ్మలను అంటించండి.
* పిల్లలు ఈ ముసుగు ధరించుటకు వీలుగా రింగుల రిబ్బన్ను రంధ్రాలలో కట్టండి.









## ప్రశ్నోత్తరాలు 5

1. **"పట్టుదల" అంటే ఏమిటి?**

   పట్టుదల అంటే మీరు చేస్తున్న పని కష్టమైన వదలకుండా చేయాలని అర్థము. దానియేలు ప్రార్థించుట మానలేదు.

2. **సింహాలు ఆకలితో ఉన్నప్పటికీ దానియేలును ఎందుకు తినలేదు?**

   దేవుడు దేవదూతలను పంపించి అవి దేనిని తినకుండా వాటి నోళ్లను ముయించెను.

3. **ఇటువంటి సమయంలో రాజైన దర్యావేషు ఏ విధమైన భావనలను కలిగియుండవచ్చు: అతనికి కాకుండా దేవునికి ప్రార్థించడం చట్టరీత్య నేరం అని మోసగించబడినప్పుడు? ఆకలితో ఉన్న సింహాల మధ్యలోనికి దానియేలును వేసినప్పుడు? దానియేలు క్షేమంగా ఉన్నప్పుడు? అధికారులను సింహాల బోనులో వేసినప్పుడు?**

   ఈ సమాధానాలను అంగీకరించవచ్చు : అతనికి ప్రార్థించాలనప్పుడు అతడు విశేషమని భావించి గర్వించియుండవచ్చు, దానియేలును సింహపు బోనులో వేసినప్పుడు అతడు చనిపోతాడేమో అని భాదపడియుండవచ్చు, దానియేలు క్షేమంగా ఉన్నప్పుడు నెమ్మదిపొందియుండవచ్చు, దానియేలును శిక్షించునట్లు చేసిన అధికారుల మీద కోపపడియుండవచ్చు.

4. **మీ జీవితంలో ఎటువంటి మంచి పనిని మీరు విడవకుండా చేయుటకు కష్టపడతారు?**

ఈ సమాధానాలను అంగీకరించవచ్చు : ప్రార్థన, పరిశుద్ధ గ్రంథం చదువుట, దేవునికి పాటలు పాడుట, తల్లికొరకు సామాన్లు కడుగుట, తోబుట్టువులతో సమాధానంగా ఉండుట, వాగ్వివాదంలో ఇతరులతో ఏకిభవించుట, మీ హృదయాలను మరియు ఆలోచనలను నియంత్రణలో ఉంచుకొనుట, చెడ్డవని తెలిసిన "అందరు" చేసే పనులు చేయకుండా ఉండుట.

5. **దానియేలును సింహపు బోనులోనుండి తీసినప్పుడు ఏమి జరిగింది?**

దానియేలు దేవుడినే అందరు ప్రార్థించాలని రాజు ప్రజలందరికి చెప్పాడు. దానియేలు ఉన్నత స్థానముకు పదోన్నతి పొందాడు. దానియేలు శత్రులు సింహాల ద్వారా చంపబడ్డారు.

## ఇంటిపని 5

దానియేలు వలె ఈ రోజు 3 సార్లు ప్రార్థించండి.

## దానియేలుతో నాటికలు 5

ఉపాధ్యాయులు: దానియేలు మీకు పునఃస్వాగతం.

దానియేలు: వందనాలు. మరొకసారి మిమ్మల్ని కలసుకోవడం చాలా సంతోషం కలిగిస్తుంది. రాణియైన ఎస్తేరు మిమ్మల్ని కలిసినప్పుడు ఎలా ఉన్నది?

ఉపాధ్యాయులు: ఎస్తేరుగారిని కలుసుకోవడం మాకు చాలా సంతోషం కలిగించింది. మీరు సింహాలతో ఉన్నట్లు ఈ రోజు మేము విన్నాము. అది నిజమేనా?

దానియేలు: అవును అది నిజమే. ఒకసారి ఒక రాత్రంతా సింహాలతో నేను ఉన్నాను. ఇంతవరకు నేబుకద్నేజరు రాజుగా ఉన్నప్పుడు జరిగిన సంఘటనలను మీకు చెప్పాను కదా. దాని తర్వాత, మాదీయులు మరియు పారసీయులు బబులోనును స్వాధీనపరచుకున్నారు. మరియొక సారి రాజు మారడంతో మేము మరల చెరలోకి తీసుకొనిపోబడినట్లు అనిపించింది ఎందుకంటే మేము క్రొత్త సంస్కృతిని మరియు అధికార పద్ధతిని నేర్చుకోవలసివచ్చింది. అయితే రాజైన దర్యావేషు నన్ను మరో ఇద్దరిని గమనించి మమ్మల్ని వెవ్వేరు ప్రాంతాల అధికారులుగా నియమించాడు. కొంతకాలము తర్వాత ఆ రాజ్యమంతటి మీద నన్ను అధికారిగా చేయాలని అనుకున్నాడు. ఇతర అధికారులు నామీద అసూయచెందారు మరియు నన్ను ఎలాగైనా వదిలించుకోవాలని అనుకున్నారు. వారు గుసగుసలాడుకోవడం నేను విన్నాను మరియు వారు ఏదో కుట్ర పన్నుతున్నారని తెలుసుకున్నాను. ఒక రోజు, ఒక నెలపాటు ఏ మనిషి వేరే దేవునికి గాని లేక వేరే మనిషికి గాని ప్రార్థించాకూడదు అని రాజైన దర్యావేషు ఒక శాసనం చేసాడు. ఆ శాసనం ప్రకారంగా ఎవరైనా దానిని ఉల్లంఘిస్తే వారు సింహాల బోనులు వేయబడతారు అని వ్రాయబడియుండెను. ప్రజలు చిన్న వస్తువులకు ప్రార్థించుటకు ప్రయత్నించేవారు. ఇప్పుడైతే సజీవంగ ఉన్న ఒక వ్యక్తిని పూజించవలసి వచ్చెను. నాకు ఇది విడ్డూరంగా అనిపించింది, కాని ఈ క్రొత్త

రాజ్యంలో ఎవరు శాసనాలను మార్చలేరు. నా దినచర్యలో భాగంగా ప్రతి రోజు నేను దేవునికి ప్రార్థించి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు సమయం గడిపేవాడిని. నా జీవితమంత ఆయన నాకు సహాయం చేస్తున్నాడు మరియు నా ఉద్యగం సరిగ్గా చేయుటకు నాకు ఆయన సహాయం నిత్యం అవసరమైయున్నది. నేను ప్రార్థిస్తూ దేవుని సహాయం అడుగుచుండగా అధికారుల గుంపు ఒక్కటి నా గదిలోనికి బలవంతంగా వచ్చి నేను ప్రార్థించుటను కనిపెట్టారు. వారు నన్ను రాజైన దర్యావేషు ఎదుటకు తీసుకొని పోయిరి. నేను చేసిన పనిని వారు రాజుతో చెప్పినప్పుడు అతడు మనస్సులో భాదపడ్డాడు. ఈ పరిస్థితినుండి తప్పించుకుని, క్రొత్తగా వచ్చిన రాజును సేవించుటకు మరియు దేశములోని ఇతర ప్రజల క్షేమముకొరకు పనిచేయుటను కొనసాగించుటకు నేను ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాను.


నన్ను రక్షించాలని రాజు ఒక రోజంతా ప్రయత్నించాడు. నేను అతని దృష్టిలో దయపొందుకొనియున్నానని నాకు తెలిసుండలేదు. అయితే రాత్రికాగా, ఇక ఏ మార్గము లేదని తెలుసుకున్నప్పుడు, వారు నన్ను సింహాల బోనులోనికి త్రోసారు. నేను ఆ స్థలమును, ఆ వాసనను, ఆ పెద్ద సింహాల మధ్య ఉన్న ఆ వెచ్చదనంను ఎప్పుడు మర్చిపోలేను. అవి చిన్న శబ్దం చేసిన నేలను కంపింపచేస్తుంది. అయితే అవి నన్ను చంపడానికి గాని నన్ను తినడానికి గాని లేక ఏమి తినడానికి కూడా ముందుకు రాలేదు. నా స్నేహితులు అగ్నిగుండంలో దేవదూతను చూసినట్లు ఇక్కడ కూడా దేవదూత ఉండేనేమో. ఉదయం కాగానే నేను క్షేమంగా ఉన్నానో లేక దేవుడు నన్ను రక్షించాడేమో అని తెలుసుకొనుటకు రాజైన దర్యావేషు స్వరమును నేను విన్నాను. నేను దేవదూత గూర్చి చెప్పను తర్వాత అతనికి నేను ఏ కీడు తలపెట్టలేదని చెప్పను. నా శత్రువులను అతడు సింహపు బోనులో వేయించాడు. ఆ సింహాలు వెంటనే వారిని తినివేసాయి. దాని తర్వాత రాజ్యంలోని ప్రజలందరూ మన దేవుడినే ప్రార్థించాలని రాజు శాసనమును వ్రాయించాడు. చూడండి, దేవుడు మరియొకసారి తన ప్రభావమును ఈ క్రొత్త రాజుకు తెలియపరచుకున్నాడు. ఈ చెరలో కూడా దేవుడు మాతో ఉన్నట్లు మేము చూసాము.

ఉపాధ్యాయులు : ప్రార్థనతో నీవు పట్టుదల కలిగియున్న విషయం మమ్ములందరిని ఎంతగానో బలపరచింది.

దానియేలు : మర్చిపోవడం చాలా సులభమే కానీ నిజానికి దేవుడు నాకు ప్రతి రోజు అవసరమైయున్నాడు. ఆయన అన్ని సమయాలలో నాకు సహాయం చేస్తాడు అందుకొరకు నేను ఎల్లప్పుడూ ఆయనకు ఋణపడియున్నాను.

## చర్య 5

### *నా సమయమును సద్వినియోగపరచుకోవడం*



ప్రతి విద్యార్థికి ఒక్కొక్క కాగితం ఇవ్వండి. వారమంతటిలో దేవునితో సమయం గడుపుటకు, ప్రార్థించుటకు, పరిశుద్ధ గ్రంథం చదువుటకు లేక దేవుని స్తుతించుటకు పిల్లలకు ఎప్పుడు కాలి సమయం ఉంటోందని ఆలోచించనివ్వండి. వారికున్న కాలి సమయాన్ని ఆ కాగితంలో వ్రాయనివ్వండి తర్వాత పిల్లలు ఆ కాలి సమయంలో దేవునితో సమయం గడుపుటకు వారిని ప్రోత్సహించండి. ప్రారంభంలో 2 నిమిషాలు దేవునితో గడపవచ్చు, క్రమేపి సమయాన్ని కొనసాగించవచ్చు.

## రాజు విందు భోజనం 5

**సింహం**

***కావలసిన పదార్థాలు :***



- మీకిష్టమైన పసుపు రంగు పండు (పైన్ ఆపిల్ లేక మామిడి పండు)
- నారింజ రంగు పండు లేక కూరగాయలు (నారింజ లేక క్యారట్ ముక్కలు)
- అరటిపండు (చెవుల కొరకు)
- చాకు
- ఎండు ద్రాక్షపండ్లు

***సూచనలు :***

1. పసుపు రంగు పండుతో సింహం ముఖం కొరకు గుండ్రంగా కత్తిరించండి.
2. మీరు ఎన్నుకున్న పండు లేక కూరగాయలతో సింహం యొక్క మేడమీద ఉన్న వెంట్రుకలవలె పెట్టండి.
3. చెవులులాగా అరటిపండును కోసి పెట్టండి.
4. సింహం కళ్ళకు ఎండు ద్రాక్షపండ్లు పెట్టండి.
5. సింహం మీసాలులాగా క్యారట్ ముక్కలను పెట్టండి.

***సిద్ధమైపోయింది! రుచికరమైన ఈ సింహం తింటూ దానియేలు కలిగియున్న ధైర్యమును జ్ఞాపకం చేసుకుందాం.***

## ఆటల తోట 5

*ముఖము మరియు ముఖకవళికలూ*



చిన్న కాగితపు చీటిల మీద విబిఎస్ కార్యక్రమములో విన్న పరిశుద్ధ గ్రంథ కథలలోని పాత్రలను లేక వస్తువుల పేర్లను వ్రాయండి. ఉదాహారణకు దానియేలు, ఎస్తేరు, రాజైన నేబుకద్నేజరు, అగ్ని, సింహం, మొదలైనవి. ఈ చీటిలను ఒక డబ్బాలో వేయండి. పిల్లలను రెండు గుంపులుగా విభజించండి. ఒకొక్క గుంపు నుండి ఒక్కరు వచ్చి డబ్బాలోని ఒక చీటిని తీసుకొని అందులో ఉన్న పాత్రను ఒక్క మాటకూడా పలుకకుండ నటించి చూపించాలి. ఈ

పిల్లలు నటించుచున్నప్పుడు వేరే పిల్లలు అది ఏమిటని లేక ఎవరని కనుక్కోవాలి. వెవ్వేరు పిల్లలను పిలుస్తూ ఈ ఆటను కొనసాగించండి. ఎక్కువ పాత్రలను కనిపెట్టిన వారు ఈ ఆటలో గెలుస్తారు.

## కప్పులతో గోపురం



పిల్లలను జట్లుగా విభజించండి మరియు ప్రతియొక జట్టునుండి ఒక్కొక్కరిని ముందుకు పంపించండి. ప్రతి ఒక్కరికి సమానంగా ప్లాస్టిక్ గ్లాస్లు ఇవ్వండి. తర్వాత ఆ పిల్లలు కంటికి గంటలు కట్టుకొని ఆ ప్లాస్టిక్ గ్లాసులతో గోపురం కట్టాలి. ఎవరిదైన గోపురం పడిపోతే వారు అవకాశం కోల్పోతారు. గోపురం పడకుండా మొదట ఎవరు ముగిస్తారో వాళ్ళు ఈ ఆటలో గెలుస్తారు.